# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 16 డిసెంబర్ 2023 : పేజీలు 13


## అంగన్వాడీల డిమాండ్లు సహేతుకం : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి




**వేంపల్లె మేజర్ న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు, ఆయాల డిమాండ్లు సహేతుకమేనని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులతో కలిసి అంగన్వాడీ దీక్ష శిబిరాన్ని సందర్శించి, సంఘీభావంగా వారి డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంగన్వాడీలకు మిగతా 2లో

# రాయచోటి రాజ'కీ'యాన్ని శాసిద్దాం..!

-ముస్లింలను రాజకీయంగా ఎదగనీయకుండా అడ్డుకుంటున్న అదృశక్తులు...

-ప్రశ్నించేవారికి ప్రాముఖ్యతలేని పోస్టులతో బుజ్జగిస్తున్న వైనం..

-చైతన్యమవుతున్న ముస్లింలు

-పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప!



నియోజకవర్గ కేంద్రం రాయచోటిలో 38% శాతానికి పైగా ముస్లిం ఓటర్లు ఉన్నప్పటికీ, మనకు వ్యూహాత్మకంగా ఓట్లు వేసే అలవాటు లేకపోవడంవల్ల ముస్లిం ఓట్లు ప్రతి ఎన్నికల్లోనూ చల్లాచెదిరిపోతున్నాయి. దీనివల్ల రాజకీయ పార్టీలు మైనార్టీల కోసం నేను ఏ మి చేయలేకపోయినా వీళ్ళు చచ్చినట్లు మనకే ఓట్లు వేస్తారు అన్న ధీమాతో ఉన్నారని స్థానికులు భావిస్తున్నారు. ఒక పార్టీ అని కాకుండా అన్ని పార్టీలు ముస్లింలను నిర్లక్ష్యం చేయడంలో పోటీ పడుతున్నాయి. దీని కారణంగా ముస్లింలకు వందలాది రంగాల్లో కాదు..కాదు జీవితాలను ప్రభావితం చేసే ప్రతి రంగంలోనూ సంపూర్ణంగా అన్యాయం, మోసం,దగా, వాగ్దాన భంగం, ఇక్తహసం లాంటివే లభిస్తున్నాయే గాని ఎక్కడ ఏ నాయకుని వద్ద ఊరట, సహాయం, సహకారం, చేదుడు లాంటివేమి లభించడం లేదు అని పలువురు స్థానికులు అనుకుంటున్నారు. మనకు చట్టసభల్లో ప్రాతినిధ్యం దాదాపు శూన్యం. గెలిచిన పార్టీలో ఒకరిద్దరి కన్నా ఎక్కువ ముస్లిం ఎమ్మెల్యేలు ఉండకపోవడం వల్ల వారిని (ఒకటి రెండు ఉదాహరణలు మినాయించి) మైనార్టీల శాఖకు అంకితం చేయడం ఆనవాయితీ అయిపోయింది. అన్నింట వివక్ష మొదలయింది. నియోజకవర్గం లోని మండల మండలం కూ వ్యాపిస్తూ ముస్లింలను అన్ని రంగాల్లోనూ నిస్సహాయులుగా, నిశ్చేష్టులుగా, ఇతరుల దయాదాక్షిన్యాలపై ఆధారపడే అర్భకులుగా తయారు చేస్తున్నది. ప్రభుత్వోద్యోగాలలో ముస్లింలు అవకాశాలకు నోచుకోవడం లేదు. అభివృద్ధి ,విద్య ,ఉద్యోగం, స్వయం ఉపాధి, సంక్షేమం ,కనీస వసతులు, గృహకల్పన ఇలాంటి అన్నిరంగాల్లోనూ ముస్లింలు నిరక్షానికి గురవుతున్నారు. పైగా మనపూర్వీకులు మన వసరాలకు ఉపయోగపడేందుకు అంకితం చేసి పోయిన లక్షల ఎకరాల భూములను ఉదాహరణకు (షాహి జామియా మసీద్ స్థలం) మనం స్వయంగా నిర్వహించుకునే స్థితిలో లేకపోవడానికి తోడు ప్రభుత్వం వంచన కారణంగా, (నాయకులు బహిరంగ సభల్లో ఇచ్చిన మాటమరిచి పోవడంతో) ఆస్థలాలు కూడా ఆవిరైపోతున్నాయి. అసలే దీన స్థితిలో ఉన్న ముస్లింలకు ఈ భూముల ద్వారా ఉపాధి ఆదాయం లాంటిది కల్పించే బదులు ముస్లింలు నమ్ముకున్న ప్రభుత్వాలే స్వయంగా అధికార పార్టీ నాయకులకు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలైన కదిరి, మదనపల్లి, ఆర్లగడ్డ వంటి అనేక పట్టణ ప్రాంతాలలోనేకాదు రాయలసీమలో ఉన్న వందల ఎకరాల వక్ఫ్ బోర్డు ఆస్తులను లీజు పేరు తో కట్ట పెట్టేస్తున్నారు. గుడ్డి బిచ్చగాడు రూపాయి బిక్ష వేస్తారు అన్న ఆశతో జోలెచాస్తే అందులో నుండే పది రూపాయలు దొంగలించే నీకృష్టుడి మాదిరిగా ప్రభుత్వాలు ప్రవర్తిస్తున్నాయి. మిగతా 2లో

## సమస్యలకు సత్వర పరిష్కారమే మండల స్థాయి స్పందన

### -జె.సి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారమే మండలస్థాయి "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమం అని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ఖాన్ తెలిపారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ది అందిస్తోందన్నారు. గ్రామస్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి.. జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి బుధ, శుక్రవారం నాడు ఒక్కొక్క మండల కేంద్రంలో "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, మండల మిగతా 2లో



## సిరి బండి దేవర పూర్వ దారిలాగే మారుస్తాం

-అభివృద్ధి పేరుతో వ్యాపారస్తుల జీవితాల్ని పణంగా పెట్టడం పద్దతి కాదు

- తెలుగుదేశ ప్రభుత్వం వస్తే ముందు ఏవిధంగా వున్నదో వ్యాపారస్తుల ఇష్ట ప్రకారం పూర్వ స్థితినే చేస్తాం

-ప్రధాన రోడ్ అంత తెలుగుతమ్ముళ్లు పసుపు కండువాలు

-టిడిపి పులివెందుల నియోజవర్గ ఇంచార్జీ బిటెక్ రవి



**పులివెందుల మేజర్న్యూస్:** పట్టణంలో అభివృద్ధి పేరుతో వ్యాపారస్తుల జీవితాల్ని పణంగా పెట్టడం పద్దతి కాదు అని, సిరి బండి దేవర కు వచ్చే మార్గాన్ని పూర్వం వున్న విధంగానే చేస్తాము అని నియోజక వర్గ ఇంచార్జీ బిటెక్ రవి అన్నారు.పులివెందుల మున్సిపల్ కేంద్రం లోని ప్రధాన రోడ్ లో లండన్ లో మాదిరిగా నిర్మిస్తున్న బోలె వార్డ్ పరిసర ప్రాంతంలో బిటెక్ రవి తన అనుచరులతో కలిసి బాబుషూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలకరించారు.ఈ సందర్భంగా రద్దీగా ఉండే పట్టణ ప్రధాన రోడ్ ను అభివృద్ధి పేరుతో బోలె వార్డ్ గా చేయడంతో అంతకు మునుపు వున్న వ్యాపారస్తుల షాపులు ఏవిధంగా జరుగుతాయి అని దాని వలన షాప్ లపైనే ఆధారపడి వున్న వ్యాపారస్తులు జీవితాల పరిస్థితి ఏంటి అని ఇవి అన్ని దృష్టిలో పెట్టుకోకుండా నిర్మాణాలు చేపట్టడం పద్దతి కాదు అన్నారు.తెలుగుదేశ ప్రభుత్వం వస్తే ముందు ఏవిధంగా వున్నదో వ్యాపారస్తుల ఇష్ట ప్రకారం పూర్వ స్థితినే చేస్తామనీ హామీ మిగతా 2లో

## పాత రామాపురంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో వ్యక్తి మృతి



-పరామర్శించిన టిడిపి అభ్యర్థి బొజ్జా రోషన్న

**కలసపాడు మేజర్ న్యూస్:** మండలంలోని పాత రామాపురం గ్రామంలో శుక్రవారం గంగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి నాయకులు నారాయణరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రామకృష్ణారెడ్డి తెల్లపాడు మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు లేక వలస పోతున్న కలసపాడు మండలంలో ఉపాధి కూలీలు...

**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు మండలంలో చెన్నుపల్లె తెల్లపాడు చింతలపల్లె పిడుగుపల్లె లింగారెడ్డి పల్లె పెండ్లి మరి కలసపాడు గ్రామ పంచాయితీలలో ఉపాధి పనులు లేక వలస పోతున్న కూలీలకు మండలంలో డిసెంబర్ లో పెట్టవలసిన ఉపాధి పనులు సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరితో పనులు పెట్టకపోవడంతో నిరుపేద కూలీలందరూ పొట్ట చేత పట్టుకొని ప్రకాశం జిల్లాకు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని వెళుతున్నారని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి, ఓ యోహాన్ మరియు జిల్లా కన్వీనర్ ఓబయ్య, తీవ్రస్థాయిలో భాదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని నిరుపేద కుటుంబాల కు చెందిన వారందరూ, సకాలంలో పనులు లేకపోవడంతో,



ఇతర జిల్లాలకు వలస పోతున్నారని బాధను వ్యక్తం చేశారు. పదిమంది ఎక్కే ఆటోలో 20 మందికి పైగా వలస పోతుంటే , ఆయా పంచాయతీలో ఉన్న సర్పంచులు చూస్తున్నారే కాని ఉపాధి పనులు ఎందుకు పెట్టడం లేదని సంబంధిత అధికారులను అడగలేకపోతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ నుండి ఏపీఓ వరకు సెంట్రల్ గవర్నమెంట్ జీతాలు తీసుకుంటున్న కూడా వారు చేయవలసిన పని సకాలంలో చేయడం లేదని రైతు కూలీల సోదరులు తెలిపారు. అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు కూలీలకు పనులు కల్పించకపోవడం చాలా బాధాకరమని, ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోతూ ఉంటే చూస్తూ సహించబోమని వీలైతే ఉపాధి కూలీలు అందరూ కలిసి ఆయా మండల కార్యాల వద్ద సమిష్టిగా ఉద్యమానికైనా సిద్ధమేనని ఆయన తెలిపారు.

## అంగన్వాడీల డిమాండ్లు సహేతుకం

**(మొదటి పేజీ తరువాయి)**ఎక్కువ గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల ముందు వైకాపా చెప్పిందన్నారు. అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ మాట తప్పడం శోచనీయమన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైకాపా కార్యకర్తలతో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టించి, తెరవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో అంగన్వాడీల కన్నీటి వరదలో వైకాపా కొట్టుకు పోతుందని తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, బి.సుబ్బారాయుడు, ఏ.సుబ్బారాయుడు, వేమయ్య, వెంకటేష్, మాస్, బద్రీ, రాఘవయ్య తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా అమరజీవి, పటేల్ వర్ధంతి..

తెలుగుభాష మాట్లాడే వారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు, భారతరత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తులసిరెడ్డి సమక్షంలో వారి సేవలు, త్యాగాలను గుర్తు చేశారు.ఇరుముడి కార్యక్రమంలో తులసిరెడ్డి..స్థానిక సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. ధ్రువ కుమార్ రెడ్డి, వినయ్ తదితర అయ్యప్ప స్వాముల శబరిమలై పవిత్రయాత్ర శుభప్రదం కావాలని తులసిరెడ్డి ఆకాంక్షించారు.

## గత ఎంపీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించిన ఎంపీ అవినాష్ రెడ్డి





**పీలేరు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 11.4.2019లో జరిగిన పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రాష్ట్రస్థాయిలో అత్యధిక మెజార్టీ సాధించి రికార్డు సృష్టించారు. ఏపీ రాష్ట్రంలో 25 ఎంపీ స్థానాలు ఉన్నాయి ఇందులో 22 స్థానాలను వైసీపీకి రాగా మూడు స్థానాలు టిడిపికి వచ్చాయి. కడప వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి కు 767678 ఓట్లురాగా టిడిపి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డికు 39666 ఓట్లు వచ్చాయి అంటే అవినాష్ రెడ్డి 371013 ఓట్ల మెజారిటీతో గెలిచారు. కడప పార్లమెంట్ సెగ్మెంట్లో బద్వేలు కడప పులివెందుల కమలాపురం జమ్మలమడుగు పొద్దుటూరు మైదుకూరు అనే ఏడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఏడు నియోజకవర్గాల శాసనసభ అభ్యర్థులు మొత్తం 337617 ఓట్ల మెజారిటీతో గెలిచారు అవినాష్ రెడ్డి కు వచ్చిన మెజారిటీతో ఏడు మంది శాసనసభ్యులకు వచ్చిన మెజారిటీతో పోల్చితే 33496 మంది ఇతర పార్టీలకు చెందిన ఓటర్లు అవినాష్ రెడ్డికు క్రాస్ ఓటింగ్ చేశారు. అదేవిధంగా రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి 262879 ఓట్ల మెజారిటీ సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. రాజంపేట ఎంపీ సెగ్మెంట్లో రాజంపేట కోడూరు రాయచోటి తంబళ్లపల్లి పీలేరు మదనపల్లి పుంగనూరు అనే ఏడు నియోజకవర్గాలలోని శాసనసభ అభ్యర్థులు మొత్తం 230902 ఓట్ల మెజారిటీతో గెలిచారు. అర్జున్ రెడ్డి కి వచ్చిన మెజారిటీతో ఏడు మంది శాసనసభ్యులకు వచ్చిన ఓట్ల మెజారిటీతో పోల్చితే 31977 మంది ఇతర పార్టీలకు చెందిన ఓటర్లు మిథున్ రెడ్డికి క్రాస్ ఓటింగ్ చేశారు. క్రాస్ ఓటింగ్ లో అవినాష్ రెడ్డి కు 33496 ఓట్లు రాగా మిథున్ రెడ్డి కు 31977 ఓట్లు వచ్చాయి. క్రాస్ ఓటింగ్ లో మిథున్ రెడ్డి కంటే అవినాష్ రెడ్డి కు1519 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. కాగా టిడిపి శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు 8282 ఓట్ల మెజారిటీతోను, విజయవాడ ఎంపీ కేసినేని నాని 7914 ఓట్ల మెజారిటీతోను, గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ 4216 ఓట్లతో మెజారిటీతో గెలిచారు.2024 ఏప్రిల్ నెలలో జరిగే ఎన్నికలలో మళ్లీ అవినాష్ రెడ్డి మిథున్ రెడ్డి వీళ్లిద్దరూ అత్యధిక మెజారిటీతో గెలిచే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## సమస్యలకు సత్వర పరిష్కారమే మండల స్థాయి స్పందన

**(మొదటి పేజీ తరువాయి)** అధికారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ప్రజలకు అవసరమైన అన్ని సేవలు సులభంగా అందించే అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేకాక మండల స్థాయిలో వచ్చిన స్థానిక సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపే అవకాశం ఉందని, సచివాలయాల పరిధిలో కూడా ఏవైనా పరిష్కారం కాని సమస్యలు ఉంటే మండల స్థాయి స్పందన కార్యక్రమంలో తెలియజేయవచ్చునున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి లు అర్జీలు స్వీకరించి పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేసి సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, తహసిల్దార్ మహేశ్వరి, ఎంపీపీ నాగ శ్రీలక్ష్మి, ఎంపీడీవో నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, సర్పంచ్ రామచంద్ర, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిరి బండి దేవర పూర్వ దారిలాగే మారుస్తాం

**(మొదటి పేజీ తరువాయి)** ఇచ్చారు. దేవర సమయంలో అంకాలమ్మ తల్లి చూపు అమ్మవారిశాల వద్ద వున్న అమ్మవారు కనపడేలా గతంలో రహదారి వుండేది అని కానీ ప్రస్తుతం రెండు అడుగులు తీస్తామని చెప్పి కంటి తుడుపు చర్య చేస్తున్నారు అని తెదేపా ప్రభుత్వం వస్తే హిందూ ప్రజల మనోభావాల దెబ్బ తినకుండా మొత్తం పగలకొట్టి పూర్వం వున్న విధంగానే చేస్తాము అని హామీ ఇచ్చారు.రోడ్డు కి ఇరువైపుల తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, చిరు వ్యాపారుల కష్టాలను తెలుసుకుంటు టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ప్రధాన రోడ్ అంత తెలుగుతమ్ముళ్లు పసుపు కండువాలు వేసుకొని ఉత్సహంగా పాల్గొనడంతో పసుపు మయంగా మారింది. ఈ కార్యక్రమం లో బిటెక్



రవి సోదరుడు జోగిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్ ,మండల కన్వీనర్లు శివమోహన్ రెడ్డి,విశ్వనాథ రెడ్డి, బాల మునిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు మధు సూదన్ రెడ్డి ,రాఘవ రెడ్డి ,శిద్దారెడ్డి , జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి,భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా ప్రకాష్ రెడ్డి, సుబ్బారెడ్డి ,ఏమి రెడ్డి , ప్రసాద్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## రాయచోటి రాజ'కీ'యాన్ని శాసిద్దాం!

**(మొదటి పేజీ తరువాయి)** ముస్లిం ఎమ్మెల్యేల అవశ్యకత,ప్రభుత్వం నిర్భయంగా ఇన్ని అన్యాయాలు చేయపూను కోవడానికి, చేసి సరిదిద్దుకోవడానికి ప్రధాన కారణం అసెంబ్లీలో మనకు ప్రాతినిధ్యం వహించేందుకు అవసరమైనంత మంది ఎమ్మెల్యేలు ఉండకపోవడమే. కనీసం ఓ 10 మంది ముస్లిం ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉండి ఉంటే సంఘంలో ముస్లిం మైనార్టీల పట్ల గౌరవం,ఆయా నియోజకవర్గాల అభివృద్ధి, సంక్షేమం పెద్ద స్థాయిలో మరోలా ఉండేది.ముస్లిం ప్రజానీకానికి రాజకీయ ప్రయోజనాలు చేసే అనుభవం తక్కువగా ఉండటం వల్ల కొన్ని చిన్న చిన్న అనుమానాలు వస్తుంటాయి.'మనం ఓటు వేసిన అభ్యర్థి గెలవకపోతే? ఇది చాలా సాధారణంగా వినిపించే అమాయక ప్రశ్న. నిజానికి ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం గెలిచే అభ్యర్థి మనం ఓటు వేయాలి'అనుకోవడం మహా పెద్ద పొరపాటు. వాస్తవంగా మనకు 'నచ్చిన అభ్యర్థికి మనం ఓటు వేయాలి'అనడం సరైన దృక్పథం. ఈ విధంగా ఓట్లు వేయడం వలన ప్రధానంగా రెండు పరిమాణాలు సంభవిస్తాయి. మొదటిది మనమందరం కలిసికట్టుగా ఓట్లు వేస్తున్నాం కాబట్టి మనకు నచ్చిన అభ్యర్థి తేలిగ్గా గెలవగలుగు తాడు. రెండవది ఒకటి రెండు చోట్ల మన అభ్యర్థి గెలవకపోయినా మనల్ని నిర్లక్ష్యం చేసిన మన న్యాయపరమైన కోరికలను చెత్తబుట్టలో పడేసిన పార్టీలు కచ్చితంగా ఓడిపోతాయి.అన్నిటికన్నా బాధాకరమైన విషయం ఏమిటంటే వీటన్నింటికీ ప్రధాన బాధ్యులు స్వయంగా ముస్లిం ఓటర్లే.ఎలాగంటే ముందు చూపుతో ఓట్లు వేసే అవసరం వచ్చినప్పుడు కూడా ఇది మా పార్టీ, ఇతడు మా ప్రాంతా నాయకుడు అన్న గుడ్డి నమ్మకంతో ముస్లిం మైనార్టీలు మళ్ళీ మళ్ళీ వారికే పట్టం కడుతున్నారు. అలా పట్టం కట్టిన ప్రతిసారి ఒకరిని మించి మరొకరు ముస్లింలను వంచించిన మళ్లీ గొర్రెపిల్ల కసాయి వాడిని నమ్ముకున్నట్టుగానే ఆ నాయకులనే పిచ్చిగా నమ్ముతున్నారు. చేసిన తప్పే తిరిగి చేస్తే జరిగిన మోసమే మళ్లీ జరుగుతుందడంలో ఎటువంటి సందేహం లేదని మైనార్టీలు గ్రహించాలి.ముస్లిం జనాభా అధికంగా ఉన్న, గెలవగలిగిన సత్తా ఉన్న, గెలుపు ఓటములను ప్రభావితం చేయగల రాయచోటి స్థానంలో ముస్లిం మైనార్టీల న్యాయకత్వంలో ఎదిగేందుకు ప్రముఖ మైనార్టీ నేతలు కృషి చేయాల్సిన అవసరం వారికి లేకపోవడం బాధాకరం. వివిధ రాజకీయ పార్టీలతో నాయకులుగా కానీ, స్వతంత్రంగా గాని గౌరవనీయమైన నాయకుడిగా ఎదగడానికి పట్టిన పట్టు విడవకుండా గట్టిగా పట్టి ఎదిగే కృషి వారు చేయాలి. గెలవగలిగిన రాయచోటిలో అసెంబ్లీ స్థానంలో ముస్లిం నాయకత్వాలు ఎదగాలనుకోని 'పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప!' ఎప్పుడో చెప్పెను ఆంగ్ల రచయిత కార్ల్ మా, అప్పుడే చెప్పేను మహాకవి శ్రీశ్రీ, ఇప్పుడే చెబుతా హక్కులను సాధించుకోవాలని అనుకోవడంలో, మైనార్టీ నేతలు టికెట్ ఆశించడంలో తప్పులేదని. సొంత నిధులతో, స్థానికబలంతో ఇంతకాలం ఆయా పార్టీల బలోపేతానికి కృషి చేశారు. పని చేస్తున్న పార్టీలపై శక్తికి మించిన ఒత్తిడి తెచ్చి ముస్లింలు టిక్కెట్ తెచ్చుకోవాలి. లేదా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నైనా పోటీ చేయాలి. ప్రతి ముస్లిం మైనారిటీ ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవాలి. ఒక వ్యూహం ప్రకారం అనుకున్న అభ్యర్థికే ఓటు వేసి గెలిపించుకోవాలి.ఇలా చేస్తే రాయచోటి నియోజకవర్గం లో 38 శాతం ఉన్న ముస్లింల ఓట్లు గంపగుత్తగాపడితే ఏ పార్టీ అభ్యర్థి అయిన, ఇండిపెండెంట్ అభ్యర్థి అయిన విజయం సాధించినట్లే.

**-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ భాష,**
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

# 4 సంవత్సరాలలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత వైసీపీ దే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** 4 సంవత్సరాలలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత వైసీపీ దే అని జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు విమర్శించారు. శుక్రవారం వారు స్థానిక బిజెపి నాయకులతో కలిసి చౌడేశ్వరి నగర్ లోని బిజెపి కార్యాలయం వద్ద నుండి గాంధీ రోడ్డు మీదుగా పెద్ద ఎత్తున బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి నిరసన తెలుపుతూ పవర్ హౌస్ రోడ్డు లోని విద్యుత్ శాఖ కార్యాలయానికి చేరుకొని పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యుత్ ఛార్జీల రూపంలో ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దిగిందిం చాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీల నేపథ్యంలో ఫ్యాన్ గాలి తిరోగమన దిశగా పయనిస్తోందని, గడచిన నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైయస్‌జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రొద్దుటూరు బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ, గడచిన నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో పలు దఫాలుగా విద్యుత్ చార్జీలను పెంచి ఆ భారాన్ని ప్రజలపై మోపి ఆర్థిక భారాన్ని కలిగిస్తూ ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లా డుతూ ఇప్పటికే పలుమార్లు విద్యుత్ చార్జీల రూపంలో అటు గృహ ఇటు వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు అదనపు భారం మోపి ప్రజల నడ్డి విరిచారని, వివిధ రకాల చార్జీలు,సెస్,సర్వీస్ చార్జీల రూపంలో ప్రజలపై మరింత భారాన్ని మోపటమే కాకుండా, విద్యుత్ కొనుగోలు విష యంలో ప్రభుత్వం అవకతవకలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు వంగలి శశిభూషణ్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ట్రెజరర్ సీవీ జయలక్ష్మి, జిల్లామైనారిటీమోర్చాఅధ్యక్షులు జాబివుల్లా, జిల్లా కార్యదర్శిసుబ్రహ్మణ్యం, ప్రొద్దు టూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఉట్టి శ్రీనివాసులు, స్థానిక కో కన్వీనర్ పర్లపాడు గౌరీశంకర్, పట్టణ అధ్యక్షులు నరేంద్ర రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఎక్సైజ్ వాహనాలకు వేలం

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్లో శనివారం ఉదయం ఎక్సైజ్ వాహనాలకు వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు సెబ్ సిఐ శ్రీహరిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ కేసుల్లో సీజ్ చేసిన పలు వాహనాలను స్థానిక నక్కల దీన్నే తాండ సమీపంలో ఉన్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10గంటలకుసెబ్‌స్టేషన్లో ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎదుట బహిరంగ వేలం నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు రుసుము రు. వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు.

# సంక్షేమ సారధికి సహకరించండి

మంచి జరిగితేనే అండగా ఉండండి – గడప గడపలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా నవరత్నాల పథకాల ద్వారా అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న సంక్షేమ సారధి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని తన పథకాల ద్వారా మంచి జరిగితేనే ఆశీర్వదిం చాలంటూ ముఖ్యమంత్రి నినాదానికి అండగా పులి వెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పులి వెందుల మునిసి పాలిటీ పరిధిలోని స్థానికసెయింట్‌ఆన్స్ స్కూల్ వద్ద నుంచి ప్రారంభమై చెన్నా రెడ్డి కాలనీ సచివాలయ పరిధిలోని క్రిస్టియన్ లైన్ తదితర ప్రాంతాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం గౌరవ మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లికిషోర్,వార్డుకౌన్సిలర్ కాంతమ్మ, వైకాపా నాయకుల ఆధ్వర్యం లో కొనసాగిస్తూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైకాపా ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ గడప గడప కార్యక్రమాలు నిర్వహించారు. ఈసం దర్భంగా వైయస్ మనో హంరెడ్డిమాట్లాడుతూ రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా అర్హు లైన అన్ని వర్గాల వారికిసంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఇంటింటా ప్రచారంలో పేర్కొంటూ అర్హత కలిగి ఉండిసంక్షేమ పథకాలు పొందేందుకు ఏవైనా ఇబ్బందులుఉంటేతమదృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు.కో ఆప్షన్ చంద్రమౌళి, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్‌ప్రసాద్, జేసి ఎస్ ఇంచార్జ్, చంద్రమౌళి,కౌన్సిల్ కొండల రావు, దేని యల్‌బాబు, కౌన్సిలర్‌దేని,కిరణ్,కన్వీనర్ రమేష్, సుబ్బరత్నమ్మ, శ్రీరామ్, సం పత్, రమేష్, సూరి, వాలంటీర్లు, గృహసారధులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**మైదుకూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మైదుకూరు 15 వ తేదీ ఉదయము వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమం కడప జిల్లా మైదుకూరు మండలము మిట్ట మాను పల్లే గ్రామంలో జరిగినది. ఈ కార్య క్రమము లో కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి అందరికీ చెప్పడం,, నానో ఎరువులు పురుగు మందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయు విధానం గురించి చెప్పడము జరిగినది.ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మి నారాయణ రెడ్డి మైదుకూరు అసెంబ్లీబిజెపికన్వీనర్‌మాచనూరు సుబ్బరాయుడు, మైదుకూరు రూరల్ మండలం అధ్యక్షులురమణయ్య మైదుకూరు అర్బన్ మండల అధ్యక్షులు రామకృష్ణ కాజీపేట మండలఅధ్యక్షులుఅజయ్ బిజెపి భిమానులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోఖాజీపేట మండలం నాగపట్నం తదితర ప్రాంతాలలో ఇటీవల తుఫాన్ వల్ల భారీగా దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి,ఇతర పంట లకు తక్షణ ప్రభుత్వం ఆదుకోవాలని,క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి,రైతులకు తగిన నష్ట పరిహారం పార్టీల కు అతీతంగా సహాయం చేయాలని అధికారులను కోరడమైనది.చెలోనుంచే వ్యవసాయ అధికారులతో పోన్ లో మాట్లాడం జరిగినది.మండల టిడిపి అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మీరెడ్డి తో పాటు తెదేపా నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# పుల్లారెడ్డిపేట హైస్కూల్లో సైన్స్ ఫేర్

– ఎంఈఓ వి. రవిశంకర్



**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సైన్స్ ఫెర్ ఘనంగా నిర్వహించినట్లు మండల విద్యాశాఖఅధికారివి.రవిశంకర్‌పేర్కొన్నారు. శుక్రవారం పుల్లారెడ్డిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలోని 8 జడ్పీ హైస్కూల్ నుండి విద్యార్థులు పాల్గొన్నట్లు ఎంఈఓ రవిశంకర్ తెలిపారు. ఈ సైన్స్ ఫేర్ నందు,1. విద్యార్థి విభాగంలో పి సంతోష్ జడ్పీ హైస్కూల్ దువ్వూరు, 2. గ్రూపు విద్యా విభాగంలో పి. శశాంక్, ఎస్. వెంకటయ్య,యం. ఏలీషా జడ్పీ హైస్కూల్ పుల్లారెడ్డిపేట 3. ఉపాధ్యాయ విభాగంలో ఏ సంజీవ రాయుడు జడ్పీ హైస్కూల్ దువ్వూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా కే.ఏ. రేణుకా దేవి,ఎస్ షేక్షావల్లి ప్రధానోపాధ్యాయులు,పి. శివ ప్రసాద్ కాలేజ్ లెక్చరర్, న్యాయనిర్ణీతలుగా పాల్గొన్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానో పాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కళాశాల అభివృద్ధికి సహకరించండి

–ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిని బుధవారం పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్ పాల్‌డాక్టర్ నరేష్ ఐక్యూఏసి కోఆర్డినేటర్‌డాక్టర్ వెంకట రావు ,అధ్యాపకులుయంబడి ఈశ్వరయ్య, (పి ఆర్ ఓ), దేరంగుల గురమ్మ , పిడి నరసింహ రెడ్డి కలిసి కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా, అందుకు సర్పంచ్ సానుకూలంగా స్పందించి తప్పకుండా తమ వంతుగా సహకరిస్తామని తెలిపారన్నారు.

# ప్రజారోగ్యమే మాకు ప్రధానం

**పులివెందుల మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యమే మాకు ప్రధానమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి లు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం వారు రోగులను పరామర్శించారు. అనంతరం పలు వార్డులను కలియతిరిగారు. ఆస్పత్రిలో జ్వరంతో చికిత్స పొందు తున్న దిగుపల్లి నరసింహారెడ్డి, పుల్లయ్యలను కలుసుకొని ఆస్పత్రి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు బాగా ఉన్నట్లు సేవలు కూడా బాగా అందుతు న్నాయని రోగులు చెప్పినట్లువారువెల్లడించారుప్రజాసంక్షేమంప్రజారోగ్యం మాకు ప్రధానమని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైద్యరంగానికిఅధికప్రాధాన్యతనిచ్చినట్లువారుతెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని వారు వెల్లడించారు.



# టిడిపి ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి సాధించారు

➤ వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని చూసి సహించలేక టిడిపి నాయకులు నోటికొచ్చినట్టు మాట్లాడడం సరికాదు

➤ మీరు ఎన్ని చెప్పినా పులివెందుల ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

➤ డిపాజిట్ ఓట్లు కూడా టిడిపికి దక్కవు ➤ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్..



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని అభివృద్ధిని సహించలేక బీటెక్ రవి నోటికి వచ్చినట్టు మాట్లాడడం తగదని, పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్‌మనోహార్ రెడ్డి నివాసంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు టిడిపి నాయకులు పై ధ్వజమెత్తారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏనాడైనా పులివెందుల అభివృద్ధి గురించి ఆలోచించిందా ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని, అందుకుబహిరంగ చర్చకి సిద్ధమని తెలియజేస్తూ, సిరి బండి దారి ఎడ్లబండితో లాగే విధంగా ఒక వైపు రెండున్నర అడుగు ఇంకోవైపు నాలుగు అడుగులుతగ్గించడానికి చర్యలు చేపట్టారని. అభివృద్ధి పనులను పూర్తి అయితే పులివెందుల పట్టణం ఒక అందమైనయూరోప్‌లాగా కనిపిస్తుం దని పేర్కొన్నారు. వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వర్గాల వారికి న్యాయం కలిగే విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ నాయకులు పులివెందుల అభివృద్ధి పైన కృషి చేస్తున్నారు అని, బీటెక్ రవి నువ్వు ఎన్ని కట్టు కదలల్లిన పులివెందుల పట్టణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని, పులివెందులలో టిడిపికి డిపాజిట్ ఓట్లు కూడా దక్కమనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్లపల్లె కిషోర్ కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు మండలం, కదిరినాధునికోటకు చెందిన పారిశ్రామికవేత్త దాసరిపల్లి జయచంద్ర రెడ్డి శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. చంద్రబాబు కండువా చేసి జయచంద్ర రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. తంబలపల్లి నియోజకవర్గంలోని తన అనుచర వర్గంతో గురువారం రాత్రి భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు. అదే



విధంగా తనకున్న మద్దతుదారులతో కలిసి సుమారు 350 వాహనాలలో 2000 మందికి పైగా ర్యాలీగా వెళ్లి టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధినేత తనను గుర్తించి తనకు నియోజకవర్గంలో సేవ చేయడానికి ఒక అవకాశం కల్పిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని తెలిపారు. తంబళ్లపల్లె తెదేపా టికెట్ తమకు కేటాయిస్తే నియోజకవర్గంలో టీడీపి జెండాను ఎగురవేస్తానని అన్నారు. నియోజకవర్గంలో జయచంద్ర రెడ్డికి బంధువర్గంతో పాటు అనుచర వర్గం కూడాభారీగాఉంది. అధిష్టానందీనిని దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. టిడిపిలో చేరిన పలువురు మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కేరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఊరగాయల రామచంద్ర, శంకర్‌రెడ్డి,ఆర్కేడాబారామ్మోహన్, చిటికి శివారెడ్డ, హరినాథ్ రెడ్డి, టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# టిడిపి హయాంలోనే అంగన్ వాడీలకు వేతనాలు పెంపు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** తెలుగదేశం ప్రభు త్వంలో అంగన్వాడిలకు 4వేల నుంచి 7500 పెం చామని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన నిరవదిక సమ్మె శుక్రవారం 4వ రోజుకు చేరింది. వీరికి మద్దతుగా తెలుగ దేశం పార్టీ నిరసనలో పాల్గొని సంఘీభావన తెలిపింది. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఒక ఛాన్స్ అన్న జగన్ ఉద్యోగస్తులతో చలగాటం ఆడుతున్నారని ఆయన అన్నారు. పాదయాత్రలో మోసపూరిత మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రి అయ్యాడని, ఈ ముఖ్యమంత్రి తాడేపల్లె నుంచి బటన్ నొక్కడం తప్ప ఏమి తెలియద న్నారు. పిల్లవాడు చెప్పినట్లు సిపిఎస్ వారానికే చేస్తా మన్నారు ఇంత వరకు ఆ ఊసే లేదన్నారు. అంగన్వాడిలకు నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న కేవలం వెయ్యి రూపాయాలు పెంచి అంగన్వాడిలు, ఔట్సోర్సింగ్లు ఉసురు పోసుకుంటున్నారనీ ఆయన దుయ్యి పట్టారు. ప్రభుత్వ ఉద్యోగు లకు టిడిపి అండగా ఉంటుందని పార్టీ అధికా రంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగస్తులకు న్యాయం చేస్తామన్నారు. అంగన్ వాడి యూనియన్, అద్య కులు,సిఐటియు నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని వార న్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు ఆపమని వారు అన్నారు. ఈకార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు అజం తుల్లా, రవీంద్రారెడ్డి,అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు రూట్ సర్వీసులు ఇబ్బంది లేకుండా చూస్తాం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల డి ఎం ఆఫీస్ నందు ఏపీఎస్ ఆర్టీసీ,పోలీస్ డిపార్టుమెంటు వారు సంయుక్తంగా సమవేశం నిర్వహించారు. ఈ సమవేశంలో పులివెందుల టౌన్ లో రోడ్డు వర్క్ జరుగుతున్న కారణంగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు రూట్ సర్వీసులను ఎటువంటి ఇబ్బం దులు లేకుండా ఆదివారం (17/12/23) నుండి బస్సుల రాకపోకలు పులివెందుల టౌన్‌లో పులివెందుల న్యూ బస్టాండ్ నుండి పులివెందుల ఓల్డ్ బస్టాండ్‌కు వయా ముదిగుబ్బ రింగ్ రోడ్డు, రంగనాయకుల గుడి, ధర్మవరం రింగ్ రోడ్డు, మీదుగా వెళ్ళును. పులివెందుల ఓల్డ్ బస్టాండ్ నుండి పులివెందుల న్యూ బస్టాండ్ కు వచ్చునప్పుడు వయా శ్రీరామ్ హాల్ పర్నపల్లి బస్టాండ్ ద్వారా వెళతాయి అని తెలిపారు. ఈ సమవేశంలో డిపో మేనేజర్ రామకృష్ణ, ట్రాఫిక్ పోలీస్ సిఐ సురేష్ రెడ్డి , ట్రాఫిక్ పోలీస్ యస్ఐ హాజివల్లి పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

## గండి దేవాలయ మెంబర్‌గా ఎన్నిక చేసినందుకు రుణపడి ఉంటాను

**పులివెందుల మేజర్ న్యూస్ :** చక్రాయపేట మండలం గండి దేవాలయ మెంబర్గా ఎన్నిక చేసినందుకు వైయస్ కుటుంబానికి రుణపడి ఉంటానని అదేవిధంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కళావతి పేర్కొన్నారు. స్థానిక పులివెందుల గంటా మస్తాన్ వీధిలో నివాసముంటున్న గండి దేవాలయ మెంబర్ గా ఎన్నికైన సోమా కళావతి వైయస్ మనోహార్ రెడ్డి నివాసంలో శుక్రవారం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహార్ రెడ్డిని మరియు ఛైర్మెన్ వరప్రసాద్ ని, రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులానికి చెందిన నాకు గండి దేవాలయ మెంబర్ గా ఎన్నిక చేసినందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, వైఎస్ అవినాష్ రెడ్డి కి మరియు వైఎస్ మనోహార్ రెడ్డికి వైఎస్ కుటుంబానికి రుణ పడి ఉంటాము అని తెలపడం జరిగింది. ఈకార్యక్రమం లో సోమ కళావతి భర్త శ్రీరాములు, కౌన్సిలర్ కొండయ్య,రిటైర్డ్ టీచర్ నారాయణ స్వామి,పుల్లయ్య,నాగేంద్ర, మోహన్, సూరి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



# రక్తహీనత అవగాహన సదస్సు




**మైదుకూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారి అధ్యక్షతన రక్తహీనత పైన అవగాహన సదస్సును మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి విచ్చేసిన డాక్టర్ శ్రీ లలిత డాక్టర్ జోష్నా రెడ్డి డాక్టర్ రీన సింధూర, ఐసిడిఎస్ ప్రసాద్ పోషకాహార నిపులు సుబ్రహ్మణ్యం కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ను ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ లక్ష్యసాధనలో చక్కటి ఆరోగ్యం చాలా ముఖ్యం కనుక ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పోషకాహార నిపుణులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రక్తహీనత కు ప్రధాన కారణం హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం ఐరన్,విటమిన్‌సిల ప్రాముఖ్యత గురించి ఏ ఆహార పదార్థాలలో ఏ పోషకులు ఎక్కువగా ఉంటాయో వివరించారు .గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ లలిత మాట్లాడుతూ మహిళలకు గల అనారోగ్య సమస్యలకు కారణాలను ఎలాంటి జాగ్రత్తలుతీసుకోవాలనివివరించారుఅలాగేవిద్యార్థులసందేహాలను తగిన సమాధానాలు ఇచ్చారు. ఐసిడిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ రక్త మార్పిడి సురక్షిత సంరక్షిత పద్ధతుల మీద అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ , ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి , జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి నరసింహారావు , తదితర ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్తలకు అన్నదానం

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా లోని రాయచోటి లో సుండుపల్లి రోడ్డులో గల ఐసిడిఎస్ కేంద్రం వద్ద గత 4 రోజులుగా వారి డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు శాంతియుతంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు శుక్రవారం మధ్యాహ్నం దాదాపుగా 600 మందికి పైగా భోజన వసతి కల్పించి, దగ్గరుండి అక్కచెల్లెమ్మలకు, అంగన్వాడి కార్యకర్తలుఅందరికీరాయచోటినియోజకవర్గటిడిపియువ నాయకుడు మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డిఅన్నదానకార్యక్రమంఏర్పాటుచేశారు. దీక్షలోవారికి మద్దతుతెలిపారు. దీంతో రాంప్రసాద్ రెడ్డికీ జిల్లా నలు మూలల నుండి వచ్చినసీఐటీయూసభ్యులుఅంగన్వాడికార్యకర్తలు,ఆయాలుకృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటుటిడిపినాయకులుకార్య కర్తలు విరివిగా పాల్గొన్నారు



# కెరియర్ గైడెన్స్, సివిల్స్ పరీక్షల అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన




**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు కెరియర్ గైడెన్స్, సివిల్స్ పరీక్షల సన్నద్ధత అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ, పరిసర ప్రాంతాల ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అఖిలభారత సర్వీసుల విజేత సి.ఎస్.బి.ఐ.ఏ.ఎస్ అకాడమీ ఫౌండర్ మల్లవరపు బాలలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా భయం వీడి సిద్ధపడాలని, భయం వీడితే విజయం మీదేనని అభిప్రాయపడ్డారు. ఏ స్థాయి పోటీ పరీక్ష రాయాలనుకున్న వాటికంటే చిన్న ఉద్యోగాల పరీక్షలకు కూడా హాజరైతే మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. సిలబస్ పై స్మార్ట్ గా ఆలోచించి పరీక్ష ప్రిపరేషన్ రూపొందిం చుకోవాలని, ప్రతి అంశంపై సొంత నోట్స్ రాసుకుని సంక్షిప్తత పాటించాలని సూచించారు. సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకొని ఎంచుకున్న అంశంపై పట్టు సాధించి పోటీ పరీక్షలలో విజయం సాధించాలని తెలియజేస్తూ తన అకాడమీలో శిక్షణ పొందిన అభ్యర్థులందరూ సాధారణ స్థాయికి చెందినవారేనని,కాబట్టి యువత దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని నిర్దేశించు కుని, అసాధారణ విజయాలను అందుకోవాలని అభిలాషించారు. శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాం డెంట్ సుబ్బయ్య మాట్లాడుతూ22 సంవత్సరాల నుండి రాయచోటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ, ఉత్తమ ఫలితాలను సాధించామని, ఇంజనీరింగ్ కళాశాలలో అత్యుత్తమ బోధన సౌకర్యాలు కల్పించడానికి న్యాక్ అటానమస్ ప్రక్రియను వేగవంతం చేశామనితెలియజేశారు. అలాగే అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి లాభార్జన లేకుండా ఎంతోమంది విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యా అవకాశాలనుకల్పించి, ఉద్యోగ అవకాశాలను కల్పించిన శ్రీ సాయి విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు, బ్యాంకింగ్, సాఫ్ట్వేర్, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని వివరిం చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైయసన్ ఆఫీసర్ ఆఫ్ గవర్నర్ నరసింహం, కళాశాల ప్రిన్సిపల్ బాలాజీ,వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్స్, దాదాపు 3000 మంది విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీలకు సంపూర్ణ మద్దతు : సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

నిరంకుశ వైఖరి, నియంత పాలన సమంజసం కాదు – యువ నాయకుడు కృష్ణ చైతన్య రెడ్డి



**కమలాపురం మేజర్న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తల ఉద్యమాన్ని అణిచివేసేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించడం నిరంకుశ వైఖరి, నియంత పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి తనయుడు యువ నాయకుడు పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కమలాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నాలుగవ రోజు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్య కర్తలకు టిడిపి నాయకులు మద్ధతు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి బాధ్యత మరచి సమ్మె చేస్తున్న అంగన్ వాడీలతోచర్చలుజరపకుండా వాలంటీర్లు, సచివాలయసిబ్బం దితో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించేందుకుచర్యలకుదిగడం ఎంతవరకు సమంజసమనిప్రశ్నించారు,జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే రూ.వెయ్యి ఎక్కువ వేతనం ఇస్తామని పాద యాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాల న్నారు, అంగన్వాడీలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కమలాపురం టిడిపి అధ్యక్షులు రాఘవరెడ్డి, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, కమలాపురం నియోజకవర్గం ఎస్సీ సెల్ టిడిపి ఉపాధ్యక్షులు మెరిన్ ప్రసాద్, శంకర్, ఓబయ, సుధాకర్ రెడ్డి, దివాకర్ పాల్గొన్నారు..

# మిచౌంగ్ తుఫాన్ బాధితులకు ఆర్థిక సహాయం

రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్




**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాటలో నడుస్తున్న రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారు దినేష్ గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలోని పాటురు గ్రామంలో దాదాపు 20 మంది రైతులు 120 ఎకరాలలో వరి పంట పండించడం చేతికి వచ్చిన పంట నీళ్ల పాలు కావడంతో నష్టపోయిన కౌలురైతులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తిగా ఒక్కొక్క రైతుకు 5000 రూపాయల చొప్పున దాదాపు 20 మంది రైతన్నలకు లక్ష రూపాయలు చిరు ఆర్థిక సహాయం చేయడం జరిగింది,ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ గత పది రోజుల క్రితం మిచౌంగ్ తుఫాన్ కారణంగా రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అనేక గ్రామాలలో వర్షపు నీరు చేరి వరి పంట వేసిన రైతులు భారీగా నష్టపోవడం అందులో భాగంగా నందలూరు మండలం పాటూరు గ్రామంలోని రైతులు దాదాపుగా నూట ఇరవై ఎకరాలు చేతికి వచ్చిన పంట నష్టపోవడం ఆ పంటలను ప్రత్యక్షంగా పరిశీలించిన మేము ఈరోజు జనసేన పార్టీ తరపున నష్టపోయిన 20 మంది రైతన్నలకు ఐదువేల రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి చిరు సహాయం చేసి మా వంతు రైతన్న కుటుంబాలకు అండగా ఉండాలని ఈ కార్యక్రమం చేయడం జరిగింది.ఎందుకంటే గతంలో అన్నమయ్య డ్యాం తెగి వరదల కారణంగా నష్టపోయిన ఈ గ్రామ ప్రజలు మరొక్కసారి భారీ వర్షాల కారణంగా నష్టపోవడం ఈ ప్రభుత్వం వారిని ఆదుకోకపోవడంకనీసంఇప్పటికీ కూడా ప్రభుత్వం అధికారులు కానీ వైసీపీ నాయకులు గానీ ముఖ్యంగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి గాని ఇక్కడికి వచ్చి ఆ రైతులను పరామర్శించి వారికి సహాయం చేయకపోవడం కనీసం వాళ్లను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం ఎలక్షన్ వచ్చినప్పుడు ఓట్ల కోసం కనబడే రైతులు, ప్రజలు వారికి కష్టాలు వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి కనపడకపోవడం సిగ్గుచేటు అని ఇప్పటికి కూడా ఈ రైతన్నలకు ఎటువంటి సహాయం చేయకపోవడం చాలా దౌర్భాగ్యమని ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి రాష్ట్ర ప్రజలు రైతన్నలు మహిళలు యువత ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని ఇంకో మూడు నెలల్లో జనసేన టిడిపి కూటమి ప్రభుత్వం వస్తుందని వచ్చిన వెంటనేనష్టపోయినప్రతి రైతన్నను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాటురు గ్రామ టిడిపి అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు కోటకొండ కృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, జనసేన పార్టీ నాయకులు కుంచా శంకర్, నరేష్, కుంచా ముద్దల కృష్ణయ్య, సుబ్బు, మణి, చంద్రమౌళి, గుగ్గిళ్ళ నాగార్జున, కొండల గారి రవి, ఉపేంద్ర, మస్తాన్ రాయల్, గోపికృష్ణ, జనసేన గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 34వ రోజు శుక్రవారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని గోపవరం పంచాయితీలోని ఇందిరానగర్, రాజీవనగర్ నందు నందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల యొక్క ముందస్తు మానిపెస్టోను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర కార్యదర్శి బచ్చల పుల్లయ్య, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, నాయకులు బచ్చల ప్రతాప్, పట్నం లక్ష్మణ్ ఇదమదాక జగదీష్, నాగరపు వెంకటరమణ, ఆంజనేయులు, సుబ్బారావు, బోదనపు సుమన్, బాచిగాండ్ల రాజా, గుండుమల్ల నాగయ్య, బాబు, నాగరపు మోహన్, చిన్నపుల్లయ్య, హరి ద్వారాకనాథరెడ్డి, స్టూడియో నరసింహ, ఇందిరానగర్ ఓబులేసు, భాస్కర్, నల్లం వెంకటసుబ్బయ్య, డిష్ బాషా పాల్గొన్నారు.



**రాయచోటి , మేజర్ న్యూస్:** స్థానిక గ్రూప్ థియేటర్స్ పక్కనున్న టీడీపీ కార్యాలయంలో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబుని శుక్రవారం రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు యల్ల టూరి శ్రీనివాసరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి బోకే అందజేశారు.అనంతరం యల్లటూరి శ్రీనివాసరాజుకు ఆహ్వానించిన సుగహాసి ప్రసాద్ బాబు ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన పార్టీ రాజకీయ స్థితిగతులపై వారిరువురూ చర్చించుకోవడం జరిగినది.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేద్దాం

ముస్సిపల్ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్




**పులివెందుల మేజర్న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేద్దాం అని పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్ అన్నారు స్థానిక మహిళ డిగ్రీ డిగ్రీ కళాశాల ఆవరణంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పులివెందుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభను బయటకు తీయాలని విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు ఇప్పటికీ పేరులో నమోదు చేసుకున్నవారు ఇంకా చేసుకోని వారు 27వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకుని ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో విజయంసాధించిపులివెందులమహిళాడిగ్రీకళాశాలకుమంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి కళాశాల అధ్యాపక బృందం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శనివారం
16 డిసెంబర్ 2023

# పులివెందుల జేఎన్టీయు కళాశాల బీటెక్ ఫలితాలు విడుదల



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో నవంబర్/ డిసెంబర్ -2023 నెలలో నిర్వహించినటువంటి బీటెక్ నాలుగవ సంవత్సరం మొదటి సెమిస్టర్(ఆర్20) రెగ్యులర్,బీటెక్ మొదటి,రెండవ సంవత్సరం మొదటి సెమిస్టర్(ఆర్ 15 మరియు ఆర్ 19)సప్లిమెంటరీ, బీటెక్ మొదటిసంవత్సరం మొదటి సెమిస్టర్ (ఆర్20) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ పరీక్షలకు 358 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 315 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై నట్లు, సప్లిమెంటరీ పరీక్షలకు 177 మంది నమోదు చేసుకోగా 50 మంది ఉత్తీర్ణత అయినట్లు తెలిపారు .ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు గాను పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన డాక్టర్ ఎస్ .హుస్సేన్ వల్లి మరియు డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణ లను ప్రిన్సిపల్ అభినందిం చారు.పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్ సైట్ లో పొందుపరిచా మని, విద్యార్థులు వెబ్ సైట్ లో పరీక్ష ఫలితాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి , పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్మెంట్ ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

## బీసీ విభాగం కార్యదర్శిగా భారతీ నియామకం

### – హర్షం వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు



వైకాపా రాష్ట్ర బీసీ విభాగం కమిటీ కార్యదర్శిగా బి.భారతీ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** వైకాపా రాష్ట్రాధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీ విభాగం కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా వేంపల్లె పట్టణానికి చెందిన ఎంపిటిసిబి.భారతీనియామకమ య్యారు. గత రెండు దశాబ్దాలుగా వైఎస్ఆర్ కుటుంబానికి విధేయత చూపిస్తూ, కుటుంబ శిష్యురాలుగా పేరున్న భారతీ పట్ల ప్రజాప్రతినిధులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్, విజయమ్మ, భారతి, ఎంపి అవినాష్ లు తనపై నమ్మకంతో బీసీ విభాగం కమిటీలో స్థానం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బీసీలకు అన్ని రంగాల్లో, వివిధ విభాగాల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తూ.. అండగా నిలవడం సిఎం జగన్ కు సాధ్యమైందన్నారు. రానున్న కాలంలో మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రచార కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు శ్రమిస్తానన్నారు. బీసిలంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు, బ్యాక్ బోన్ క్లాస్ అని నిరుపించిన ఘనత సిఎం జగన్ దేనన్నారు.

## వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం "రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంగల వీరాంజనేయులు'



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణానికి చెందిన "రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు" 'గంగల వీరాంజనేయులు' అయినా నాకు వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం "రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా" నియమించడం జరిగినది. ఈ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి "శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి" కి కడప పార్లమెంటుసభ్యుడు"వైఎస్అవినాష్ రెడ్డి"కి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ "శ్రీ వైయస్ మనోహర్ రెడ్డి"కి వైఎస్ఆర్సిపి వాణిజ్యవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుప్పం ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలుపుతూనన్ను ప్రోత్సహించు వైఎస్ఆర్సిపి 'నాయకులకు, కార్యకర్తలకు' స్నేహితులకు నా శ్రేయస్సు కోరే" కాపునాడు (బలిజ) కులస్తులకు" నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను నా శక్తికి మించి పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు

# అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పిన జగన్ : టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ మాట తప్పారని జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదివిరాళ్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాలుగవ రోజు అంగన్వాడీలు సమస్యలు పరిష్క రించాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు తెలుగుదేశం, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ మరియు ప్రజా సంఘాలు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన డిమా ండ్ల పరిష్కారం కొరకు నిరసనలు తెలుపుతుంటే ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహ రిస్తుందన్నారు, ప్రభుత్వం అంగన్వాడి తాళాలను పగలగొడుతూ సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటీర్లను ఉపయోగించి ఉద్యమాన్ని నీరుగాడ్చాలన్న కుట్ర చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా ఇంచార్జ్ భూతమాపురం వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ఏసుదాసు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదన్నారు. సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల గెలిపిస్తాయని బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కార్మికులు, కర్షకులు అదే బటన్ నొక్కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు పుష్పరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి. శివకుమార్, ప్రజా సంఘాల నాయకులు వెంకట్ స్వామి, అంగన్వాడి యూనియన్ నాయకులు భాగ్యమ్మ ,లక్ష్మీదేవి, నర్సమ్మ, సుబ్బలక్ష్మి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల గుర్తింపు కార్డుల విషయంలో జగన్ మరోసారి పునరాలోచించుకోవాలి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పూర్వకాలం నుంచి అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల గుర్తింపు కార్డు విషయంలో ముఖ్యమంత్రి జగన్ మరోసారి పునరాలోచించుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పాపన్న రాయల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి వైద్య రంగంలో గ్రామీణ వైద్యులు రిజిస్టర్ సేవలు అందిస్తున్నారన్నారు. ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో తమకు తామే సాటి అన్నారు. అటువంటి గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డు అందించే ప్రక్రియలో ఇంతవరకు ఏ ప్రభుత్వము మొగ్గు చూప లేదన్నారు. ఇలా దశాబ్దాల కాలం పాటు వైద్య సేవలు అందించిన తాము ఐక్యతగా ప్రభుత్వాలపై పోరాడాలని ఎంచుకు న్నామన్నారు ఈ నేపథ్యంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తమ సమస్యలను విన్నవించామన్నారు. ఇందుకు స్పందించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో429 చేసి, శిక్షణ కూడా ఇప్పించారన్నారు, ఆ జీవో అమలయ్య నాటికి వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆ తర్వాత అధికారం చేపట్టిన ముఖ్య మంత్రిలు రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లు కూడా జీవోను విస్మరించాన్నారు. అనంతర అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తమ సమస్యలను విన్నవించామన్నారు. ఆయన కూడా స్పందించి 2017లో 469 జీవో విడుదల చేశారన్నారు. ఆ జీవో కూడా అమలయ్య నాటికి చంద్ర బాబు ప్రభుత్వం దిగిపోయింది అన్నారు. ఆ తర్వాత ప్రతిపక్ష నేతగా చేపట్టిన పాదయాత్రలోజగన్‌కుతమ సమస్యలను విన్నవించామ న్నారు.. తాము అధికారంలోకి రాగానే గ్రామీణ వైద్యులను విలేజ్ క్లినిక్ లలో విలీనం చేస్తామని పలు సందర్భాల్లో నిర్దిష్టమైనహామీ ఇచ్చారని తెలిపారు. జగన్ అధికా రం చేపట్టి నాలుగున్నర సంవత్సరాల పైబడి కాలం కావస్తున్న ఇంతవరకు ఇచ్చిన హామీ నెరవేర్చ లేదన్నారు. ప్రస్తుతం గ్రామీణ వైద్యుల మా సమస్యలను చంద్రబాబు ఆయన తనయుడు లోకేష్‌కు వివరించాల్సి వస్తోందన్నారు. ఇక ఎన్నికలు సమీ పిస్తున్న నేపథ్యంలోతమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ వైద్యులుపోరాటం ప్రారంభి ంచామన్నారు. ఈ విషయమై తాడోపే డో తేల్చుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల ఓట్లు కలిగి ఉన్నామన్నారు. ఈ ఓట్లన్నీ సీఎం జగన్‌కి దక్కాలని మా ఆకాంక్ష అన్నారు. అందుకే గ్రామీణ వైద్యుల గుర్తింపుకార్డులవిషయంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి పునసమీక్షించాలని,ఆ మేరకు అధికారపార్టీనాయకులు,ప్రజాప్రతి నిధులు, మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున తాము కోరుతున్నామన్నారు.

# సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకుంటే ఊరుకోం

### – ఉద్యమాల ద్వారా తగిన బుద్ధి చెబుతాం
### – ఎన్నికల ముందు సిఎం ఇచ్చిన హామీ అమలు చేయాలి
### – ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి



అంగన్వాడీల సమ్మెకుసంఘీభావంతెలుపుతున్న ఎల్.నాగసుబ్బారెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** దౌర్జన్యాలు, బెదిరింపులు, ఒత్తిడిలతో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేయాలనుకుంటే ఊరుకోమని, ఉద్యమాల ద్వారా తగిన బుద్ధి చెబుతామని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు గత నాలుగు రోజులుగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు సంబం ధించి న్యాయమైన సమస్యలను పరిష్కరించ కుండా, సమ్మెను నిరుగార్చే విధంగా సిఎంజగన్, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, యాని మేటర్లు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలకొడితే సహించబోమని అన్నారు. సిఎం జగన్ ఎన్నికల ముందు అంగన్వాడీలకు జీతాలు పెంచుతామని మాటిచ్చి తప్పడం దురదృష్టకరమన్నారు. అలాగే అంగన్వాడీలకు జీతాలు పెంచని ప్రభుత్వం..సంక్షేమపథకాలనుకూడా నిలిపి వేసిందని,మళ్లీజగనేరావాలంటూప్రచారం జరుగుతోందన్నారు. చిరుద్యోగులకు, స్కీం వర్కర్లకు తీవ్ర అన్యాయం చేసిన జగన్ ఎందుకు మళ్లీ రావాలని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా, భవన నిర్మాణకార్మికసంఘంఅధ్యక్షుడు బి. రామాంజనేయులు,బాలాజీ,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెపై అక్కసు తగదు

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** అంగన్వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మె పై ప్రభుత్వం,అధికారులు అక్కసు వెళ్లగక్కడం ప్రభుత్వం దిగజారుడు తనాన్ని తెలియజేస్తుందని ప్రభుత్వానికి వారిపై అక్కసు తగదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలుపరచకుండా న్యాయం కోసం పోరాటం చేస్తున్న అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టి సచివాలయం ఉద్యోగులతో అంగన్వాడీకేంద్రాలనునడిపించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం తీరును ఖండించారు. ప్రభుత్వం తీసుకున్న అనాలోచితము నిర్ణయం మూ లంగా ఒక లక్ష 10 వేల అంగన్వాడీ కుటుంబాలు రోడ్డున పడ్డతాయని ఆవేదన వ్యక్తంచేశారు.అంగన్వాడీల సమ్మెకు తెలుగుదేశం పార్టీ పోరాటానికి మద్దతు ఇస్తుందని తెలిపారు.అంగన్వాడీలకు 26 జీతంతో సుప్రీమ్ కోర్ట్ ఆదేశాల ప్రకారం గ్రాడ్యుటీ మన రాష్ట్రములో అమలు చేయాలని వారి రిటైర్మెంట్ తరవాత ప్రభుత్వం ఉద్యోగుల మాదిరి 62 సంవత్సరాలు చేయాలి.మూడు యాపులు రద్దు చేసి ఒకే యాప్లో విధులు నిర్వహించే విదంగా చేయాలని వేతనాలతో కూడిన మెడికల్ సెలవలు ఇవ్వాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం, రూపనగుడి హుస్సేన్ పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణం లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని ప్రభుత్వవిప్ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల ననుసరించి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి వైఎస్ఆర్సిపినాయకులు, మండల ఉపా మండలాధ్యక్షులు రామిరెడ్డి ద్వజారెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ తోట శివ సాయి, వైసీపీ పార్టీ నాయకులు సిహెచ్ రమేష్ , మండల నాగేంద్ర , అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున,రమణ, రౌఫ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో**

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** పులివెందుల లోని "ఆహార విజ్ఞాన శాస్త్ర , సాంకేతిక కళాశాల"లో "అమర జీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి" కార్యక్రమం శుక్రవారము 15 డిసెంబర్ జరిగింది. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు గారు చేసిన పోరాటాన్ని సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జయమ్మ, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, కుమారి పావన దీప్తి, ఎన్. వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళి అర్పించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు**

**మైదుకూరు మేజర్న్యూస్ :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అమ్మవారి శాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా మార్కెట్ పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు వెళ్లి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా పూలమాలతో నివాళులర్పించినారు ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర



అవతరణకు చేసిన కృషిని కొనియాడారు పొట్టి శ్రీరాములు కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏలవలి హరికిషన్ సెక్రటరీ డివి సునీల్ కోశాధికారి ఎలిసెట్టి గురు ప్రసాద్ కార్యవర్గ సభ్యులు పల్లె వెంకటేశ్వర్లు శంకురి రమణయ్య మలిపెద్దు హరినాథ్ కోట సంజీవ్ కుమార్ పబ్బతి వేణు గోపాల్ చిలంకూర్ మారుతి శ్రీకాకొల్లు గోపాల్ గుండా ఆనంద్ ఎల్లనూరు శివ పేరూరు రాము శెట్టి సురేంద్ర సతీష్ బాబు పాలూరు చంద్ర తదితరులు పాల్గొన్నారు.



**అమరజీవి "శ్రీ పొట్టి శ్రీరాములు" విగ్రహానికి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు**

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** శుక్రవారం నాడు అమరజీవి "శ్రీ పొట్టి శ్రీరాములు" 71వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాలమేరకు రాజంపేట పట్టణంలోని జోలిబజార్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన టిడిపి శ్రేణులు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబూబకర్, మాజీ పట్టణ అధ్యక్షుడు తరిగోపుల సంజీవరావ్, పార్లమెంటు అధికారి ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, బీసీ సెల్ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇడిమడకల కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మన్నూరు పీరు సాహెబ్, పట్టణ ఉపాధ్యక్షుడు గూడూరు హరి, బూత్ కన్వీనర్ లో చేరి బాలాజీ, పాల ప్రకాష్, చింతల హరీష్, ఎన్టీఆర్ కేశవ, మల్లెం నరేష్ రాయల్, గ్రామ/వార్డ్ కమిటీ అధ్యక్షులు తేజాల ఆనంద్, మండెం కరిముల్లా, పసుపులేటి పెంచలయ్య,రమణరాజు,ఐటీడీపీ మేడా ముని బాలసుబ్రమణ్యం,తెలుగుయువతసునీల్ శెట్టి, దుగ్గినేని చంద్రబాబు నాయుడు, బిసిఆర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ బి సురేష్ బాబు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో అమరజీవి పొట్టి శ్రీరాములు ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ డిసెంబర్ 15వ తేదీన మహానుభావులకు వర్ధంతి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భూమి రెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు భాషను కాపాడుకోవడంలో తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణ త్యాగం చేసిన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన త్యాగశీలి అని ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమర నిరాహార దీక్ష చేసి ప్రాణవర్పించిన అమరజీవి మహానుభావుడు పొట్టి శ్రీరాములు సేవ మరువలేనిదని అలాగే ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశభక్తిని భారతదేశపు ఐక్యతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఉక్కుమనిషి స్వాతంత్ర భారత తొలి హోం మంత్రిగా గృహ మంత్రిగా దేశాన్ని ఐక్యత చేసి మనలో సమైక్యత స్ఫూర్తిని నింపిన ఉక్కుమనిషి స్వాతంత్ర సమరయోధుడు వల్లభాయ్ పటేల్ ఇటువంటి మహానుభావులకు మనం వారి వర్ధంతి రోజున వారు సమాజానికి చేసిన సేవలు మర్చిపోకూడదని వారి చిత్రపటాలకు విద్యార్థులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



**పులివెందుల మేజర్ న్యూస్ :** సర్దార్ వల్ల భాయ్ పటేల్ వర్ధంతి ,పొట్టి శ్రీ రాములు వర్ధంతి సందర్భంగా శుక్రవారం పులివెందుల వైయస్ మనోహర్ రెడ్డి నివాసంలో మున్సిపల్ ఇంచార్జి వై. ఎస్. మనోహర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పిస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జె. సి. ఎస్ ఇంచార్జి కిషోర్ చంద్రమౌళి, నూరభాష్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్, కో ఆప్షన్ చంద్రమౌళి, నాయకులు డేనియల్ బాబు, నాగరాజు, సంపత్, సుభాష్, సోఫాలా వీరా, కొండయ్య, కుళ్లాయప్ప, బ్యాటరీ ప్రసాద్, ,మస్తాన్, శ్రీరాములు, బాషా, గంగిరెడ్డి, ఈశ్వరయ్య, రమేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



**జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదనిజిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడని కొనియాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16 న జన్మించి 1952 డిసెంబరు 15న అమరులయ్యారన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడని, ఆయన త్యాగ ఫలితమే, కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం 1953 అక్టోబర్ 1 న ఏర్పడిందన్నారు. అనంతరం, తెలంగాణ ప్రాంతంలో తెలుగు మాట్లాడే జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడన్నారు. ఇటువంటి మహనీయుల జయంతి, వర్ధంతి ఈ సందర్భంగా వారి జీవితం నుండి స్ఫూర్తి పొంది యువత సన్మార్గంలో, దేశ భక్తితో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, బీసీసంక్షేమ శాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిమ్మనపల్లిలో 49అంగన్వాడీ సెంటర్లు తెరిపించాం



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** నిమ్మనపల్లి మండలంలో 49 అంగన్వాడీ సెంటర్లను తెరిపించినట్లు ఎంపీడీఓ శేషగిరి రావు తెలిపారు. అంగన్వాడి వర్కర్లు గత మూడు రోజులుగా నిరవధిక దీక్ష చేస్తుండడంతో సచివాలయ సిబ్బందితో అంగన్వాడి కేంద్రాలు తెరచి పిల్లలకు పౌష్టికాహారం అందజేశా మన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. అంగన్వాడి వర్కర్లు నిరవధిక దీక్షలో ఉన్న కారణంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో తాము 49కేంద్రాలను తెరిపించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఎస్టీ కాలనీ స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, ప్యాడ్స్, పెన్,పెన్సిల్ వితరణ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం లో శుక్రవారం అనంత రాజుపేట పరిధిలోని ఎస్టీ కాలనీ ఎం పి పి స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, ప్యాడ్స్, పెన్ లు , పెన్సిల్ ను, అనంత రాజుపేట ఎంపీటీసీ బండారు మల్లికార్జున,ఉప సర్పంచ్ సుబ్రహ్మణ్యం పేద పిల్లలకు మంచి సహృదయంతో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూపిల్లలనుబోజనాలు సంక్రమంగా పెడుతున్నారా,లేదాఅనిఅడిగితెలుసుకున్నారు. వార్డు మెంబర్లు, బుజ్జమ్మ,హస్తి భరత్ కుమార్ రాజు, స్థానిక దళిత నాయకులు గంగాధర్, నాగరాజు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య బ్యూరో, మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా లోని రాయచోటి నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించిన పలు శుభకార్యాలయాల్లో రాయచోటి టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు సుగువాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. నియోజకవర్గం లోని గాలివీడు మండలం, తూముకుంట గ్రామం రెడ్డివారిపల్లిలో వరుడు కుంట్లపల్లి చంద్రశేఖర్ నాయుడు కుమారుడు వినోద్ కుమార్ నాయుడు హేమావతి (సూర్యశేఖర్ నాయుడు కుమార్తె నాగన్న గుట్టపాలెంఎగువగొట్టివీడు)ల వివాహవేడుకలో పాల్గొని,వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాయచోటి నియోజకవర్గం చిన్న మండెం మండలం చాకిబండ గ్రామం బలిజపల్లె లో తంగాల భాస్కర్ నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రేమ్ కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజక వర్గం వాల్మీకిపురంలో ఫోటో గ్రాఫర్ ప్రేమ్ కుమార్ అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందారు. వారి కుటుంబానికి మదన పల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 54,500 రూపా యలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ప్రెసిడెంట్ ప్రసాద్ మరియు కమిటీ సభ్యులు భరత్,అవినాష్ స్పష్టంచేశారు. ఫోటోఅండ్ వీడి యో గ్రాఫర్లకు అసోసియేషన్ అండగా ఉంటు ందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించాలి

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించి ఎక్కడేగాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కడప డిఎస్పి షరీఫ్ పోలీస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన వల్లూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి పోలీసు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఘర్షణలు జరగకుండా పోలీసు గస్తిని పటిష్ట పరచాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షణ ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైనకేసులవివరాలను కూడా అడిగి తెలు సుకున్నారు, కార్యక్రమంలో కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి,ఇంచార్జ్ఎస్ ఐ హృషి కేశవరెడ్డి, సిద్ధవటం ఎస్సై పెద్ద ఓబన్న పాల్గొన్నారు

# అచీవ్మెంట్ అవార్డు అందుకున్న ఎమ్మెల్సీ



**కడప బ్యూరో మేజర్ న్యూస్ :** హైదరాబాదులోని హైటెక్ సిటీ లో బ్రెయిన్ ఫీడ్ వారి ఆధ్వర్యంలో జరిగిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమంలో భాగంగాలైఫ్ టైం అచ్యుమెంట్ అవార్డును టీచర్స్ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్ర రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నూతన టెక్నాలజీతోకొత్తకొత్త విధానాలతో విద్యార్థు లకు బోధన్ అందించే విధంగా రాష్ట్రంలో పలువిద్యాసంస్థలుపనిచేస్తున్నా యని అంతేకా కుండా విద్యార్థులకు క్షేత్రస్థాయి నుంచే సులభతరంలో విద్యను అందించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని దానికి ప్రతిఫలంగానిరాష్ట్రాలలో వివిధ సంస్థల వారు ఇలాంటి చక్కటి అవార్డులకు అర్హత సాధిస్తు న్నారన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమాన్య నందజీ, కిరోలెక్స్ గ్రూప్ సీఈవో ఎండి మంజులా పూజా ప్రాఫ్, బ్రెయిన్ ఫీడ్ అధినేతబ్రహ్మం,అలాగేవివిధ రాష్ట్రానికి విచ్చే సిన విద్యా సంస్థల అధినేతలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# రూ.29 లక్షలతో వాటర్ ట్యాంక్,పైపులైన్ నిర్మాణం

## – భూమిపూజ చేసిన ఎమ్మెల్యే నవాజ్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,తట్టివారి పల్లి పంచాయతీ, బాలాజీ నగర్ నందు రూ. 29 లక్షలతో ఏర్పాటు చేయనున్న వాటర్ ట్యాంక్,పైపులైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే నవాజ్ బాషా శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు తట్టివారిపల్లి సర్పంచ్ సిద్దల దీపా వేమారెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డిలు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపేట వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మురుగునీటి కాలువలు, వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ల,సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తట్టివారి పల్లి పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనకు తగినన్ని నిధులు మంజూరు చేశారన్నారు. ఇందులో భాగంగానే బాలాజీ నగరులో వాటర్ ట్యాంక్,పైప్ లైన్ నిర్మా ణానికి రూ. 29 లక్షల మంజూరు చేయ డంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిస్వార్థంగా ప్రజలకుసేవచేస్తున్న నాయ కుడుఎమ్మెల్యే నవాజ్ బాషా అని కొనియా డారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనా లు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిది ద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం..

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పలు ప్రభుత్వ భవనాలను తంబలపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి శుక్రవారం ప్రారంభిం చారు. మండలంలోని పెద్దపాలెంలో నిర్మించిన హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం,ములకలచెరువులో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం-1 లను ఎమ్మెల్యే ప్రారంభించారు. మొదటగా సెంట్రల్ స్కూల్‌లోవైయస్సార్‌పార్టీజెండా ఆవిష్కరణ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ప్రజలకు సకాలంలో సేవలు అందించ డానికి రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. తద్వారా ప్రజలు సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించడం జరుగుతుం దన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా మండలము లోని రైతులకు ఆయ రైతు భరోసా కేంద్రాలలో కావలసిన ఎరువులుఅందుబాటులో ఉంటాయ న్నారు. దీంతో రైతులకుసకాలంలో ఎరువులు అందు బాటులో ఉండటంతో పాటు ఇతర సమస్యలు పరి ష్కారం అవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లకుండా గ్రామాల్లోని వైద్య సేవలు అందించడానికి హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మాధవరెడ్డి, జడ్పీటిసి మోహన్ రెడ్డి, ఎంపీపీ సాయి లీల, మార్కెట్ యార్డ్ చైర్మన్ రజని సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవీంద్రారెడ్డి, విశ్వనాథ్, ఆముదాల మధుసూదన్ రెడ్డి,మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచులు రహమత్ బి, చిన్న మేకల వెంకటరమణారెడ్డి, సుదర్శన్ రెడ్డి, జయచంద్ర, ఎంపిటిసీలు అయిషా చంద్ బాషా, రఫీ, శ్రీనివాస్ రెడ్డి,నాయకులుకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్ వాడీ కేంద్రాలను తెరిపించిన అధికారులు



**కమలాపురం మేజర్‌న్యూస్ :** వేతనాలు పెంచాలని తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్ వాడీకార్యకర్తలు హెల్పర్లు సమ్మె చేస్తుండడంతో మూతపడిన అంగన్‌వాడికేంద్రాలనుమహిళపోలీస్‌పర్యవేక్షణలో అధికారులు తెరిపించారు. శుక్రవారం కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాలకు ఉన్న తాళాలను పగలగొట్టి తెరిపించారు. ఆ కేంద్రాల్లో ఉన్న వస్తువులనుపంచనామాచేయించారు. జిల్లాకలెక్టర్ ఆదేశానుసారం బాలింతలు, గర్భవతులకుఅత్యవసరసేవలు అందించేందుకు గాను సచివాలయం సిబ్బంది ద్వారా ఈ కేంద్రాల నిర్వహణ చూస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు, అయితేకొన్నిచోట్లఅంగన్‌వాడీకార్యకర్తలు,హెల్పర్లుతాళాలు పగలగొట్టి కేంద్రా లను తెరుస్తే సచివాలయం సిబ్బందిపై కేసులు పెడతామని హెచ్చరించారు..



## సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి



ఎంపీడీవో వెంకటరెడ్డి..

**రాజుపాళెంమేజర్ న్యూస్:** ఉపాధి హామీ పథకం కింద 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టిన పనుల తనిఖీలో భాగంగా సామాజిక తనిఖీ బృందానికి సంబంధిత అధికారులు సిబ్బంది సహకరించాలని ఎంపీడీవో వెంకటరెడ్డి సూచించారు. మండలంలోని 15 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద ఖర్చు చేసిన 5కోట్ల పనులకు సంబంధించి ఈ తనిఖీ నిర్వహిస్తారన్నారు. ఇందులో కూలీలు చేపట్టిన పనులు గ్రామ సచివాలయం భవనాలు తనిఖీ చేస్తారన్నారు. గ్రామాల్లో ఈనెల 24 వరకు సామాజిక బృందంఈతనిఖీలోపాల్గొంటారు అన్నారు. తనిఖీ అనంతరం రూపొందించిన నివేదికలను బహిరంగ సభ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు

## అక్రమ కేసులు పెడితే సహించం పోలీసులు పద్ధతి మార్చుకోవాలి

బీసీవై పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి పి డేవిడ్..




**కడప మేజర్న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రమ చంద్ర రెడ్డి అధికార అండ చూసుకుని పోలీసులు అధికారులు సాధారణ మహిళలు, ప్రజలు, రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని బీసీ యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి పి.డేవిడ్ హెచ్చరిం చారు.రాష్ట్రంలో పోలీసులు పద్ధతి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, మహిళలు అనేది చూడకుండా రాత్రి 9 గంటల సమయంలో అరెస్టు చేసి, పోలీసు స్టేషన్ లో నిర్బంధించడం ఏ రాజ్యాంగంలో ఉంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కోసం, మహిళల కోసం, యువత కోసం మా అధినేత రామచంద్ర యాదవ్ నేతృత్వంలో బీసీవై పార్టీ ఎంత వరకైనా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. అధికార పార్టీ నాయకులు పోలీసులని అడ్డం పెట్టుకుని సామాన్య ప్రజలపై కేసులు పెట్టించడం మంచి పద్ధతి కాదని అధికారం శాశ్వతంగా ఉండదని గుర్తు చేశారు.

## ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టెన్సీ కమిటీ మెంబర్‌గా సి. వి. జయలక్ష్మి నియామకం



**ప్రొద్దుటూరు, (మేజర్ న్యూస్):** రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కోశాధికారి, ప్రొద్దుటూరు కు చెందిన మహిళా న్యాయవాది సి.వి. జయలక్ష్మిని రైల్వే గుంతకల్ డివిజన్ ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టెన్సీ కమిటీ మెంబర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె శు క్రవారం తెలిపారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తనపై ఎంతో నమ్మకం వుంచి ఈ పదవి ఇవ్వడం ఆనందకర మన్నారు. తన పదవిని సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవికి, బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ కి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డికి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డికి, జిల్లా కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు మిట్స్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు శనివారం రోజున ఫ్రెషర్స్ డేను జరుపుకుంటున్నట్లు కళాశాలప్రిన్సిపాల్డాక్టర్సి.యువరాజ్ అన్నారు.ఈకార్యక్రమానికిముఖ్య అతిథిగా న్యూఢిల్లీ లోని డి.ఆర్.డి.ఓ డైరెక్టర్ జనరల్ ఏం.కె.హడ పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఆటపాటలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం సాయంత్రము 4.30 గంటలకు ప్రారంభమవు తుందని ఆయన అన్నారు.కావున విద్యార్థుల వారి తల్లిదండ్రులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు

## సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ధర్నా

- బిజెపి నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి,
- మాచనూరు సుబ్బరాయుడు మైదుకూరు బిజెపి నియోజకవర్గ కన్వీనర్
- విద్యుత్ కొనుగోళ్లలో ఘరానా మోసం సామాన్యుడి నడ్డి విడిచిన జగన్ సర్కార్



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు లోని నంద్యాల రోడ్ లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద భారతీయ జనతా పార్టీ బిజెపి ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపుపై ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిబిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి, మాచనూరు సుబ్బరాయుడు మైదుకూరు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాట్లాడుతూవిద్యుత్ కొనుగోళ్లలో ఘరానా మోసంసామాన్యుడి నడ్డి విరిచినజగన్ నాలుగున్నర ఏళ్ల జగన్ పాలనలోఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిన జగన్ సర్కార్,కు వ్యతిరేకంగామైదుకూరులోని 33/11 కెవి సబ్ స్టేషన్ వద్ద, ధర్నా చేపట్టారు.రాష్ట్రంలో ప్రజలకు కరెంట్ బిల్లుల షాక్ - రాష్ట్ర ప్రభుత్వ తీరుతో ప్రజల జేబులు చిల్లురాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఉండి సరైన ప్రణాళిక లేక అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేయడంలో విఫలమైంది. గడచినా నాలుగుసంవత్సరాలలో 2 నుండి 3 రేట్లు విద్యుత్ చార్జీల పోటు ప్రజల పైన పడింది. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం గత మూడునెలల నుండి విద్యుత్ వినియోగదారులపైనా వేస్తున్న అదనపు భారం దాదాపు 700 కోట్లకు పైమాటే. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్మరియూ సప్లై అంచనా వేయడంలో దారుణంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం. వాన కాలంలో కూడా కరెంటు కోతల కష్టాలుసృష్టించబడ్డాయి. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలలో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. 2019 లో జగన్మోహన రెడ్డి అధికారంలోకి వచ్చే సమయానికి ఉన్న విద్యుత్ చార్జీలు నేడు రెండు నుండి మూడు రేట్లు పెరిగాయి. ఈ మధ్య కాలంలో ఒక్కోయూనిట్ ని మార్కెట్లో 26 రూపాయిల చొప్పున కొనుగోలు చేస్తు ప్రజల జేబులకు చిల్లు వేస్తున్నారు, ఇందులో వేలాది కోట్లరూపాయిల అవినీతి ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక లోపం వల్ల, అసమర్థ నిర్వహణ వల్ల నేడు యూనిట్ 26 రూపాయిల చొప్పున కొనుగోలు చేసిప్రజలపైన అదనపు భారం మోపారు.ఈరోజు ఒక్కో యూనిట్ ని మార్కెట్లో 26 రూపాయిల చొప్పున కొనుగోలు చేస్తు ప్రజల జేబులకుచిల్లువేస్తున్నారు,ఇందులో వేలాది కోట్ల రూపాయిల అవినీతి ఉంది. రాష్ట్రంలో వినియోగదారులకు వస్తున్న విద్యుత్ బిల్లులుతప్పుల తడకగా ఉన్నాయి. ఒకే తరహా కనెక్షన్ ఉన్నప్పటికీ ఒక మాసంలో వినియోగించిన యూనిట్లు ఒకటేఅయినా కూడా వారికి వస్తున్న బిల్లులు మధ్య భారీ అంతరాలుండడం ఆందోళన కలిగిస్తున్నది. రాష్ట్రంలో గత నాలుగుసంవత్సరాలలో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు అని తెలిపారు ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశి భూషణ్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మరియు మాజీ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి ,బిపి ప్రతాప్ రెడ్డి, రామకృష్ణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.





## అట్టహాసంగా సొసైటీ కాలనీ మునిసిపల్ పార్క్ ప్రారంభం



- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 26వ వార్డు సొసైటీ కాలనీ నందు8 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన పార్కును మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్ భాష లాంఛనంగా ప్రారంభించారు.శు క్రవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు ఏవి ప్రవీణ్ కుమార్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,సదా శివరెడ్డి, ఏపీ ఎండిసీ చైర్మన్ షమీమ్ అస్లాం,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,శాంతారాం హాస్పిటల్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,సచివాలయల కన్వీనర్ అనంత మునిశేఖర్,మున్సిపల్ కౌన్సిలర్లతో కలసి మునిసిపల్ పార్కును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ 8 కోట్ల రూపాయలతో పార్కుని అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. నిత్యం ప్రజలు యాంత్రిక జీవనంతో ఆహ్లాదకరానికి దూరమవుతున్న పరిస్థితుల దృష్ట్యా కాలనీ ప్రజలకు సౌకర్యవంతంగా అన్ని సౌకర్యాలతో పార్కును అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రజలు ఉదయం వాకింగ్ చేసుకోవటానికి అనువైన వాతావరణం కల్పించడమే కాకుండా వయోవృద్ధులు, మహిళలు,బాల బాలికలు సేద తీరడానికి పచ్చదనంతోపాటు ఆట వస్తువులను అందుబాటులోకి తెచ్చామన్నారు.పట్టణాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిం చడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా పార్క్ ముందు ఏర్పాటు చేసిన వైయస్సార్సిపి పార్టీ జెండాను ఎగురవేశారు.స్థానిక సచివాలయం నందు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## విద్యుత్ చార్జీలు తగ్గించాలి : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో స్థాణిక విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం వద్ద ప్రొద్దుటూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షులు శశిభూషన్రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ బిల్లులతో పాటు, రకరకాల పన్నులు పెంచి, పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం మోపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నాలుగున్నర సంవత్సర కాలంలో 8సార్లు విద్యుత్ బిల్లులు 3రెట్లు అదనంగా పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి 84వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలు చెల్లించాలన్నారు. విద్యుత్ డిస్కంలు నష్టాలలో నడుస్తున్నాయని అన్నారు. రైతాంగానికి 9గంటల ఉచిత విద్యుత్ అందిచాల్సిఉ ండగా వ్యవసాయ మోటార్లు బిగించి రైతాంగాన్ని నడ్డి విరుస్తున్నారన్నారు. నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడం లేదన్నారు. మద్యనిషేధం చేస్తానని చెప్పిన జగన్ రాష్ట్రంలో మద్యాన్ని ఏరైలు పారుస్తున్నారన్నారు. రాష్ట్రంలో అవినీతి పెచ్చుపెరిగి పోయిందని, భూమాఫియా, శ్యాండ్ మాఫి మాతో పాటు అనేక ప్రాంతాలలో క్రికెటెబెట్టింగ్. జూడం, మట్కాను అధికార పార్టీ కనుసన్నల్లో నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఈ సర్కారును దించితే తప్ప ప్రజలు బాగుపడరనిఅన్నారు.ఈధర్నాకార్యక్రమంలో రాష్ట్ర మహిళామోర్చా కోశాధికారి నీటి జయలక్ష్మి- జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇంచార్జ్ ఉద్దే ఉర్జ, శ్రీనివాసులు, కో-కన్నీనర్ వర్లపాడు గౌరిశంకర్ పట్టణ అధ్యక్షులునరేంద్రరావు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
16 డిసెంబర్ 2023

# పూలే విగ్రహ ఏర్పాటుకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదు..?

– బీసీహెచ్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ సూటిప్రశ్న




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో ఏడు సంవత్సరాల క్రితం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి తీసుకు వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ప్రశ్నించారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో ఇప్పటికే ఒకచోట శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం ఏర్పాటు చేయగా మరోచోట ఏర్పాటు చేసి త్వరలో ప్రారంభోత్సవం చేసుకోనున్నదని దీనికి అనుమతిచ్చింది పాలకులా,అధికారులా అని సూటిగా నిలదీశారు.మదనపల్లి పట్టణంలో గడిచిన 10 సంవత్సరాలుగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయడానికి అనుమతి కావాలని కోరుతూ అధికారులకు,పాలకులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.కాపు సోదరులు పట్టణంలో రెండు చోట్ల విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చారని,అయితే బీసీల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు,ప్రభుత్వం పూలే విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ఎందుకు ప్రేమ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీల ఓట్లు దండుకోవడంపై ఉన్న ప్రేమ,విగ్రహం ఏర్పాటుకు అనుమతించడంపై ఎందుకు లేదని,త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు ఓటుతో గుణపాఠం నేర్పే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు.తాము అడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నామని,ఇటీవల కాలంలో మదనపల్లె పట్టణంలో భూ కబ్జాలు పెరిగిపోవడంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లామని వివరించారు.నీరుగట్టువారి పల్లి సర్వే నెంబర్ 102లో రాజకీయ పెత్తందారీ వ్యవస్థ పని చేస్తుందని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా అలాంటి పద్ధతులకు స్వస్తి పలకాలని పేదలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీలపై కేసులు పెడితే సైన్యంలా పోరాటాన్ని సాగిస్తామని,పేదలపై కక్ష్య సాధింపు ధోరణి మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు రెడ్డెప్ప, లక్ష్మన్న, శ్రీనివాసులు, రామకృష్ణ,చంద్రయ్య, గురుమూర్తి, నాగేంద్ర, కమలాకర్, శంకర, జగన్నాథం, రాజకుమార్, రమేష్, యువరాజ్, చంద్రమోహన్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

–ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** జనవరి 7.8 తేదీల్లో కడప నగరంలో జరిగే రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ 9వ రాష్ట్ర మహాసభలు విజయ వంతం చేయాలని స్థానిక పోరుమామిళ్ల పట్టణంలోని లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో డైరెక్టర్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం కరపత్రం విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు. మరియు నిరుద్యోగులు. మేధావులు విచ్చేసి ఈ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలన్నారు. అంతేకాకుండా ఈరోజు ఉన్నటువంటి రాష్ట్ర పరిస్థితులలో, సంక్షేమ హాస్టల్ లలో చదువుతున్నటువంటి విద్యార్థులు నిత్యం అనేక సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. హాస్టల్స్ లో రెగ్యులర్ వార్డెన్స్ లేక ఇన్చార్జిలతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొస్తుందని దీంతో విద్యార్థులపై పర్యవేక్షణ కరువై, నిత్యం విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. హాస్టల్స్ లో చదువుతున్నటువంటి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేజీబీవీలో ప్రారంభించిన ఇంటర్ కోర్సులకు అధ్యాపకులను నియమించకుండా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ టీచర్లతో మా మ అనిపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంద న్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి నిరు ద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం నిలవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు. హరి. పురుషోత్తం. కళ్యాణ్ విద్యార్థులు పాల్గొన్నారు..

# రైల్వే స్టేషన్స్ అభివృద్ధి కమిటీ సభ్యునిగా రాంప్రసాద్ రెడ్డి



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** గుంతకల్ డివిజన్ రైల్వే కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా పుల్లంపేటకి చెందిన బిజెపి కిషన్ మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కో కన్వీనర్ రాచమల్లు రాం ప్రసాద్ రెడ్డి నియమితుల య్యారు. గురువారం ఈ మేరకు అధికారుల నుండి ఆయనకు ఆదేశాలు అందాయి. నేటి నుండి 31 డిసెంబర్ 2024వ తేదీ వరకు ఆయన ఈ కమిటీ సభ్యులుగా కొనసాగుతారని ఆదేశాలు అందాయి. క్రింది స్థాయి నుండి భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేస్తూ, నేడు రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తూ, పార్టీ తనకు కేటాయించిన ఏ పనినైనా సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎటువంటి వివాదాలు లేకుండా బిజెపి పార్టీని బలోపేతం చేసేలా కృషి చేస్తూ, ప్రస్తుతం కిషన్ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్గా బాధ్యతలు నిర్వహిస్తూ అందరికీ తలలో నాలుకగా మెలుగుతున్న రాచమల్లు రాంప్రసాద్ రెడ్డి నీ రైల్వే గుంతకల్ డివిజన్ రైల్వే స్టేషన్స్ అభివృద్ధి కమిటీ సభ్యునిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశాలే శిరోధార్యమని, పార్టీ ఏ పదవి కట్టబెట్టిన శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పార్టీకి,పార్టీ నాయకులకు కార్యకర్తలకు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో కన్సల్టేటివ్ కమిటీ సభ్యునిగా నియమించినందుకు తగిన న్యాయం చేసేలా కృషి చేస్తానని,అందుకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరికి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కు, ఇతర నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో తాము పని చేస్తున్నందుకు గర్వపడుతున్నామని, కాషాయ జెండా నమ్ముకొని కష్టపడి పని చేస్తే అవకాశాలు అవే వస్తాయని, కష్టపడే వారికి బిజెపిలో తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన తెలియజేశారు. కావున యువత పెద్ద ఎత్తున బిజెపి పార్టీని బలపరిచి, నాయకులుగా ఎదిగేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.

# జీవో నెంబర్ 21,31లను రద్దు చేయాలని మోకాళ్లపై నిరసన కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఎర్పాటు చేసి ,జీవో 21,31 లను తక్షణమేరద్దు చేయాలని ఏఐటీయూసీ కడపజిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ డిమాండ్ చేశారు. పోరుమామిళ్ళ పట్టణం లో ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరే షన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మోకాళ్ళ మీద నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారీగా పెంచినడీజిల్ పెట్రోలు,వంట గ్యాస్, విద్యుత్ చార్జీలు ధరలు తగ్గించి ,డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నేడు ఆటో డ్రైవర్లు కుటుంబాలు అగమ్యగోచరంగా తయార య్యాయ న్నారు.అద్దె ఇళ్లల్లో ఉంటున్నామని, ఆటోను తోలగ వచ్చిన డబ్బులు కుటుంబ పోషణ కు కూడా సరిపోలేదని, బాడుగలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం మా మొర్రను ఆలకించి ఆటో వర్కర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలనికోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు ఫిఎఫ్,ఈ.యస్ ఐ పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేవిదంగా చూడాలని కోరారు.రిజిస్ట్రేషన్‌ఫీజులు, ఇన్సూరెన్స్ రేట్లు తగ్గించాలని, బిఏ, బీకాం, ఎంఏ చదువుకొని ఎలాంటి ఉపాధి లేక ఆటో నడుపుతున్న కార్మికులకు ఈ ప్రాంతంలో ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు వీరయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్,సహాయకార్యదర్శికేశవ, ఆటో యూనియన్ నాయకులు చంద్ర, అన్వర్, నరసింహులు, సుబ్బు,మాజీ గౌరవాధ్యక్షులు ఈశ్వరయ్య, గోపన్న, , అధిక సంఖ్యలో ఆటో నాయకులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములు పాదయాత్ర



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అయ్యప్ప స్వాములు వేంపల్లె లోని సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానం నుంచి గండిక్షేత్రం శ్రీవీరాంజనేయ స్వామివ దైవస్థానం వరకు పాదయాత్ర చేశారు. అలాగే అక్కడి నుంచి శబరిమలైకు బస్సు ద్వారా ప్రయాణమయ్యారు. శుక్రవారం రామ్మోహన్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప నామస్మరణతో అయ్యప్ప స్వాములు బస్సుయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగాధృవకుమార్ రెడ్డి స్వామి మాట్లాడుతూ స్వామి మాల వేయడంతో ఎన్నో సంవత్సరాల పుణ్యం లభిస్తుందని, దైవస్మరణతో మతబేధాలు లేకుండా అన్ని మతాలవారు అత్యధిక శాతం స్మామి మాల వేశార న్నారు. అలాగే అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సుబ్బయ్య, వినయ్, మణికంఠ, కుమార స్వామి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల ధర్నాకి మద్దతుగానిలిచిన జనసైనికులు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట,నందలూరు మండలంలోని అంగన్వాడీ టీచర్ల ధర్నాకి మద్దతుగా నిలిచి అంగనవాడి టీచర్లకి రాజంపేట జనసేన పార్టీ జనసైనికులు అంగన్వాడీ టీచర్ల ధర్నాకి మద్దతుగానిలిచి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. జనసేన నాయకులు అబ్బిగారి గోపాల్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు అంటే తల్లి తర్వాత తల్లి లాంటి వారు ఎందుకంటే గర్భిణీ స్త్రీలు పసిపిల్లలనుండి సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాలు దాకా అంగన్వాడి టీచర్లే చూసుకుంటారు అందుకె తల్లి తర్వాత తల్లి అని అంటారు. శుక్రవారం అంగడి టీచర్లకి చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని. తల్లి తర్వాత తల్లి లాంటి అంగన్వాడి టీచర్లకి కనీస వేతనం 26 వేలు చెయ్యాలి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అమలు చెయ్యాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేసారు, వాళ్ళకి ఎల్లప్పుడూ మా జనసేన పార్టీ అండగా ఉంటుందని సమస్య ఎక్కడున్నా ప్రశ్నించడానికి జనసైనికులు ముందుంటారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కత్తి సుబ్బరాయుడు సార్ , నగర అధ్యక్షుడు పలుకూరి శంకర్ , యువ నాయకుడు అబ్బిగారి గోపాల్ , మైనార్టీ యువ నాయ కుడు లతీఫ్ బిసి నాయకుడు చౌడయ్య జన సైనికులు పాల్గొన్నారు.



# నేడు ఇడమడకలో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం...

– హాజరుకానున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇడమడక గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ హెల్త్ సెంటర్ ను మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ జయచంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ నగిరి శ్రీకాంత్ లు పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరులో జయ చంద్రారెడ్డి, శ్రీకాంత్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ నూతన భవనం ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉదయం 9 గంటలకు ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.మైదుకూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి హాజరవుతారనివారుతెలిపారు.కావునసంబంధితఅధికారులు,మండలం లోని వైసిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.



నేడు ఎమ్మెల్యే ప్రారంభిస్తున్న వైయస్సార్ హెల్త్ సెంటర్

# అంగన్వాడీ మహిళలపై ప్రభుత్వ బెదిరింపు చర్యలు దుర్మార్గం



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా:పీలేరు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు, హెల్ఫేర్ లు వారి సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని పైగా బెదిరింపులకు పాల్పడడం దుర్మార్గపు చర్య అంటూ,తెలుగుదేశం , జనసైనికులు పార్టీశ్రేణులు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి, మండల మాజీ అధ్యక్షులు అమరనాథ్ రెడ్డి, బెజవాడ దినేష్, పోలిశెట్టి సురేంద్ర టీడీపీ శ్రేణులు ప్రభుత్వంపై మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకుఅంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పీలేరు పట్టణంలోని అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం ఎదురురుగా శుక్రవారం సమ్మెచేస్తు వా రికి సంఘీభావం తెలిపారు.వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్దంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై పని కట్టుకొని వేధించడం,వారిపై కేసులు నమోదు చేయడం దారుణమని అన్నారు.కొత్త అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ కార్డులు, మౌలిక సదుపాయాల కల్పన, విధినిర్వా హణలో చనిపోతే కారుణ్య నియామకాలు, సంక్షేమ పథకాలు కొనసాగింపు లాంటి జగన్ రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని, అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోఉన్నపుడు చంద్రబాబు నాయుడు అంగన్వాడీ కార్యకర్తల గౌరవ వేతనాన్ని 4,200నుంచి రెండు విడతల్లో 10,500 పెంచారని గుర్తుచేశారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీ యూనియన్ల తో చర్చించి వారి సమస్యలు పరిష్కారం చేసే విధంగా చంద్రబాబు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,సిఐటియు నాయకులు వెంకట రామయ్య, సాంబశివ,వెంకటేష్, అంగన్వాడీలు రూప, సుహాసిని,సరళ,రెడ్డెమ్మ,శారద యల్లమ్మ, ఆదిలక్ష్మి, నాగరత్న, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ముంబయిలో సీనియర్ సిటిజన్స్ జాతీయ కౌన్సిల్ సమావేశం

– హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో అల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశం గురువారం జరిగింది.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు బదాని ఆధ్వర్యంలో జరిగిన సమావే శానికి సెక్రటరి జనరల్ హరి,సెక్రటరీ ఫైనాన్స్ అంకుష్ జంబాలిలు హాజరయ్యారు.అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ నుండి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,కార్యదర్శి రామచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్య క్షులు ముని గోపాల కృష్ణలు హజరు కావడం జరిగింది.ముఖ్యంగా ఈ సమావేశంలో అజెండాలో పొందు పరిచిన ఎనిమిది అంశాలు గురించి చర్చించడం జరిగిందని మునిగోపాల కృష్ణ తెలిపారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధులు సలహాలు, సూచనలుఅందించారన్నారు. అలా ా మాజీ జాతీయ అధ్యక్షులు చాప్ కే మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కమిటి సభ్యులు సంఖ్య నమోదును మరింతగా పెంచా లని సూచించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున నారాయణ మూర్తి, మునిగోపాల కృష్ణలు స్పందిస్తూ 2007 చట్టం గురించి సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు. మదనపల్లె డివిజన్ కు సంబంధించినవయో వృద్ధుడైన శంకర్ రెడ్డి అనే 68 సంవత్సరాల వ్యక్తి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషనుకు తన కుమారుడు తన పోషణ బాధ్యతలను స్వీకరించడం లేదని పిర్యాదు చేశారని జాతీయ స్థాయిలో అందరి దృష్టికి తీసుకు రావడంజరిగిందన్నారు.ఆవిషయంపైన ఆంధ్ర ప్రదేశ్రాష్ట్ర అధ్యక్షులు జాతీయ అధ్యక్షులకు తెలియజేశాన న్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి బాధితుడు శంకర్ రెడ్డి ఫోన్లో మాట్లాడిఅన్నివిషయాలుతెలుసుకోవడం జరిగిందని వెల్లడించారు.అతడికి సలహాలు, సూచనలు ఇచ్చారని పేర్కొన్నారు. చివరగా మునిగోపాలకృష్ణ స్పందిస్తూ జాతీయ స్థాయిలో సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరించడంలో అసోసియేషన్ ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేశారు.

## ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వస్తాం



**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు శుక్రవారంతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మండలం అంబవరం గ్రామానికి విచ్చేసిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి కి, కడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డికి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్ రెడ్డికి గ్రామ ప్రజలు గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం భూపేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండావిష్కరణ చేసి అనంతరం రాముల దేవాలయం,ఆంజనేయ గుడి లో భూపేష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా ఆయన అంబ వరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుం బాన్ని కలిసి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టు కొని బాబు మినీ మేనిఫెస్టోలో పొందుపరచిన మహాశక్తి, అన్నదాత, యువగళం,బీసీలకురక్షణ చట్టం,ఇంటి ంటికి సురక్షిత మంచినీరు, పూర్ టు రిచ్ వంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్ని విధాలుగా లబ్దిపొందుతారో హామీ పత్రాలను(బాండ్) ఇచ్చి భరోసా కల్పిస్తూ అభివృద్ధికి నడక నేర్పిన, భావితరాలకు బాట చూపిన విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని వివరించారు. అటువంటి నాయకుడు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కు ఎంతో అవసర మని కాబట్టి మనమందరం కలిసి పని చేసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తిరిగి తెలు గుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పోట్లదుర్తి సీఎం. సురేష్ నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, రామయ్య, గోపాల్, శ్రీనాథ్,అనంత నాయుడు, రమేష్,రాజు,చిన్న,గంగయ్య,నారాయణ నాయక్, రామస్వామి నాయక్, శ్రీనివాసులు, సర్పంచ్ సుజాత భాయ్,హరి ప్రసాద్,చౌడయ్య, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



## పేదల చదువులపై విషం చిమ్మే, రాతలు రాయడం మానుకోవాలి

– మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పేద పిల్లల భవిష్యత్తు బాగుండాలని, కార్పొరేట్ స్థాయి విద్య అందరికీ అందాలనే ఉద్దేశ్యం తోనే జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులకు ట్యాబ్లు అందజేయడం జరిగిందని, కోట్ల రూపాయల ఖర్చుతో మెరుగైన విద్యా బోధన కోసమే బైజుస్తో ఒప్పందం కుదుర్చుకోవడం అదే విధంగాట్యాబ్ లో మిగతా అప్లికేషన్ లు ఇన్స్టాల్ చేయకుండా పటిష్ట రక్షణ కల్పించడం జరిగిందని, మెరుగైన విద్యకు అవసరమైన అన్ని చర్యలు తీసు కునే ప్రభుత్వం పిల్లకు ట్యాబ్ లు అందిస్తున్నదని, ఇంతకుమునుపు ఏ ప్రభుత్వం తీసుకోని విప్లవాత్మక నిర్ణయాలు మార్పులు విద్యా వ్యవస్థలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్నది అని వాటి పై కూడా రాజకీయం చేయడం హాస్యా స్పదంగా ఉందని, నాడు నేడు క్రింద స్కూళ్లను సుందరంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో ఇంగ్లీష్ మీడియం చదువుల ద్వారా రాష్ట్రంలో ప్రక్షాళన దిశగా విద్యా విధానం మార్పులు చేయడం జరిగింది అనికుల పిచ్చి , జగన్ మీద అహంకారపూరిత ఉద్దేశ్యము తోనే రామోజీ తన మీడియాలో , చివరకు పిల్లల చదువులను కూడా వదలకుండా విషం చిమ్మే రాతలు రాయడం మానుకోవాలని లేకపోతే ప్రజలే సరైన గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే ఉంటాయని వైఎస్ మనోహర్ రెడ్డి తెలియచేశారు

## జానకి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్



ఈశ్వరయ్యతో మాట్లాడుతున్న వైఎస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలో చెందిన ఈశ్వరయ్య కుమార్తె బైరి వసుంధర అలియాస్ జానకి నీ గురువారం గొంతు నులిమి చంపాడు అన్న విషయం విధితమే ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి,లు శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా ఈశ్వరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అధైర్యపడవద్దని బాల వాసు కఠినమైన శిక్ష పడుతుందని ఎక్కడున్నా తొందరలోనే పోలీసులు బాలవాసును పట్టుకొని వచ్చే విధంగా పోలీసులతో మాట్లాడుతామన్నారు. ఇలాంటి క్రూరమైన నేరస్తులకు కఠిన శిక్ష విధించితే జానకి ఆత్మ శాంతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ దాసరిచంద్రమౌళి, జెసిఎస్ ఇన్చార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, నగిరి గుట్ట నాగరాజు, రసూల్, పద్మనాభరెడ్డి, ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 21వ తిరుమలపాదయాత్ర



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేటలో కడప జిల్లా జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 21 వ తిరుమల పాదయాత్ర.శనివారం ఆకెపాడు గ్రామం నుండి తిరుమలకు పాదయాత్ర ఆకేపాడులో శ్రీవారి కళ్యాణం అనంతరం పాదయాత్ర ప్రారంభం.అయింది ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ని సన్మానించి పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి.ఈ యాత్ర నాలుగు రోజుల పాటు సాగనున్ననది పాదయాత్రలో అడుగడునా పూలమాలలతో స్వాగతం పలికిన ప్రజలు. పాదయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు.పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో సంపూర్ణ పరిజ్ఞానం

– వన్ టౌన్ సిఐ వల్లి బాషా వెల్లడి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** పుస్తకాలు చదవడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని,మంచి పుస్తకం మంచి మిత్రుడితో సమానమని మదనపల్లె వన్ టౌన్ సిఐ వల్లి బాషా పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక మదనపల్లి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట విశాలాంధ్ర బుక్ హౌస్ ను శుక్రవారం వన్ టౌన్ సీఐ వల్లి బాషా ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు సమాజంలో ఎదుగుదల కు దోహదపడతాయని అన్నారు.పుస్తకాలతో స్నేహం చేస్తే పుస్తకం ఒక మంచి సమాజం వైపు నడిపిస్తుందన్నారు.యువత విద్యార్థులు పుస్తక పఠనం వైపు ప్రయాణం చేయాలని సూచించారు.పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరు మూడు రోజులు పాటు స్థానికంగా ఉన్న విశాలాంధ్ర బుక్ హౌస్ లో పుస్తకాలు కొనుక్కొని పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు.సిపిఐ నాయకులు కృష్ణప్ప ప్రస్తుతం విద్యార్థులు,యువత సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారన్నారు.ఈ సమాజానికి మంచిది కాదని,పుస్తక పఠనం మనిషి పరిపూర్ణతను పెంచుతుందన్నారు.విశాలాంధ్ర బుక్ హౌస్ నందు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని,పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస గౌడ్, హెచ్.సి రామ్మూర్తి,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శనివారం
16 డిసెంబర్ 2023

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి – డ్రంక్ అండ్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేయాలి – జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్





**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రోడ్డు ప్రమాదాల నివారణపై వివిధ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ పకడ్బందీగా అమలు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు విధిగా పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు మరియు జాతీయ రహదారులపై అవసరం మేరకు వేగ నిరోధకాల సూచిక బోర్డ్ లు ఏర్పాటు చేయాల న్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మనం తీసుకొనే చర్యలు ప్రజలకు ప్రయోజనం కలిగించే విధంగా ఉండాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందని ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడంవల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి వారికి ఫైన్ వేయాలని సూచించారు. పెద్ద వాహనాలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు వెనుక వైపు రేడియం స్టిక్కర్ లు తప్పనిసరిగా ఉండాలని, ఇందుకు సంబంధించి పోలీసు, రవాణా శాఖ పక్కా ప్రణాళికతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగా హన కల్పించాలన్నారు. వాహనాలలో అధిక లోడుతో రవాణా చేసే వారిపై చర్యలుతీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాయచోటి, రాజంపేట, మదనపల్లె రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, డీస్ట్రిక్ ఇన్చార్జి ట్రాన్స్పోర్ట్ అధికారి దినేష్ చంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ఆర్టీసీ, పోలీస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు చర్యలు : జెసి

– క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలన చేస్తున్నాం



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సాధారణ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలు అన్నమయ్య జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పగడ్బందీ చర్యలు చేపడుతున్నామని ఇందుకు రాజకీయ పార్టీ నాయకులు అందరూ సహకరించాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి మరింత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మహిళా పోలీసులను ఏర్పాటు చేసి మహిళా ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలించడం జరుగుతోందని, జిల్లాలో ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందని, తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేస్తున్నామని ఇందులో ఎటువంటి సందేహాలున్న వెంటనే తెలియజేయాల న్నారు. డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను ఒకటికి రెండుసార్లు మరలా పరిశీలించడం జరిగింద న్నారు. వచ్చే సాధారణ ఎన్నికలలో 18 సంవత్సరాల పూర్తయిన వారందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఎన్రోల్ చేసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గతంలో డిలీట్ అయిన ఓట్లను బిఎల్వోల ద్వారా పోలింగ్ స్టేషన్ ల వారీగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, రాయచోటి, రాజంపేట, మదనపల్లె ఆర్డీఓలు ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుతో సామాన్యులపై పెనుభారం

– ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న వైకాపా ప్రభుత్వం – చిత్తూరు బస్టాండ్ నందు బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అధిక విద్యుత్ చార్జీలతో ఏపీ ప్రజలను జగన్ సర్కార్ లూటీ చేస్తోందని భాజపా నాయకులు ఆరోపించారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం విద్యుత్ బిల్లులు తగ్గించాలని చిత్తూరు బస్టాండ్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్, ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, మదనపల్లి,పీలేరు కన్వీనర్లు పి. భగవాన్, పొత్తూరి శ్రీకాంత్,సీనియర్ నాయకులు బర్నేపల్లి రవికుమార్,రాజంపేట పార్లమెంటు ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,పట్టణ అధ్యక్షులు జర్మన్ రాజు,రూరల్ మండల అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్,గోపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరముట్ల వెంకటేష్,బాల సుబ్రహ్మణ్యం యాదవ్,రఘు రామ్ రెడ్డి,పూల నాగరాజు,నాగ రెడ్డెమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ విధానంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.రైతు లకు 9 గంటలు నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి రెండు విడుతలుగా రాత్రి,పగలు ఇవ్వడం పట్ల ప్రభుత్వం మాట తప్పిందని విమర్శలు గుప్పించారు.కరెంటు బిల్లులు పట్టుకుంటే షాక్ కొట్టే పరిస్థితిలో అధిక ధరలు ప్రజలకు భారంగా మారాయిన్నారు. పెట్రోల్, డీజిల్,నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజా సమస్యలను గాలికొదిలేశారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు తమ స్టిక్కర్లు అంటించుకుని వైకాపా ప్రభుత్వం పబ్బం గడుపుతోందని దుయ్య బట్టారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తుంటే వాటిని ప్రక్కదోవ పట్టిస్తున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే బిజెపికి ప్రజలు అండగా నిలవాలన్నారు.మోడీ పాలనతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోతోందని కొనియాడారు.దేశ ప్రజలు బిజెపి వైపే ఉన్నారని,అందుకు ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో దేశంలో అన్ని రాష్ట్రాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు స్పష్టం చేశారు.ఈ నిరసనలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బండెన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట మండలం బీరంగి పంచాయతీ గుగూటి కోనలో వెలసి ఉన్న బండన్న స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి శ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి ఆధ్వర్యంలో బండెన్న స్వామి ఆలయం ఆవరణంలో 51 అడుగుల ఎత్తైన శివుని విగ్రహం, 24 కేజీల బరువు ఉన్న స్పటిక శివలింగంతో పాటు 221 దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందుతున్న ఈ ఆలయంలో సోమవారం, శుక్రవారం, ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఇక్కడకు వచ్చే భక్తులకు కోరికలు తీర్చే బండెన్న స్వామిగా ప్రగాఢ నమ్మకం కలుగుతోంది. ఈ క్రమంలో శుక్రవారం స్థానికులతో పాటు, కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ధర్మకర్త పగడాల లక్ష్మీపతి స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# పేకాటరాయుళ్లపై మెరుపు దాడి : 11 మంది అరెస్ట్...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టమోటా మార్కెట్ సమీపంలో గురువారం రాత్రి పేకాట ఆడుతున్నానని సమాచారం అందడంతో సీఐ తుమ్మిశెట్టి మధు, ఎస్సై గాయత్రి తన సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న 11 మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ, 23,500/– స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ మధు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ టమోటా మార్కెట్ సమీపంలో జూదం ఆడటం వలన జూదంలో డబ్బులు పోగొట్టుకున్న వాళ్ళ టమోటాలుఅమ్మడానికివచ్చినరైతుల దగ్గర ఉన్న డబ్బును దొంగలిం చడానికి అవకాశం ఉంటుందని అందువలన మార్కెట్ యజమానులతో సీఐ సమావేశం ఏర్పాటు చేసి మార్కెట్ పరిసరాలలో ఇటువంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలుజరిగితేవారిపైచట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే టమోటా మండి ఓనర్ పైకూడాకేసునమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాము అని సీఐ తెలిపారు.



# అంగన్వాడీల ఉసురు తగిలితే ఏ ప్రభుత్వమైనా గద్దె దిగాల్సిందే : మండిపల్లి

– అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంత వరకు మీ వెంటే ఉంటా

– అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి: తెలుగుదేశం నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి డిమాండ్



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా నాలుగవ రోజు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణ కేంద్రంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు సంఘీభావంగా రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తమ సంఘీభావాన్ని తెలిపి, వైసీపీ ప్రభుత్వంపై తమదైన శైలిలో ధ్వజమెత్తారు. అనంతరం ధర్నాలో పాల్గొన్న అంగన్వాడీలకు, ఆయాలకు దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వయంగా అందరికీ ఆయనే వడ్డించారు. ఈ సందర్భంగా మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు ఎడాపెడా హామీలిచ్చి, నేడు అధికారకాలం ముగుస్తున్నా నేటికీ అంగన్వాడి అక్కచెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామి నీటి మీద వ్రాతలుగా మిగిలిందని అంగన్వాడి వర్కర్లు, వెల్ఫేర్లు, మినీ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం, మినీ సెంటర్లకు మెయిన్ సెంటర్ లుగా మార్చి కార్మికు లను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గత 48 సంవత్సరాల నుంచి గర్భిణీలకు బాలింత లకు చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న కనీసం ఉద్యోగ భద్రత లేదని వీరికి లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని, సంక్షేమ పథకాలు అమలు చేయడంలేదని, అలాగే ముఖ్యంగా రకరకాల యాపులు తెచ్చి అంగ న్వాడీలకు పని భారం పెంచారని ధ్వజమెత్తారు. గత మూడు సంవత్సరాల నుండి అంగన్వాడీలకు రావలసిన బకాయిలు ఇవ్వకుండా కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లు పర్యవేక్షణ పేరుతో అనేక మంది విజిట్ల పేరుతో అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని సర్వీసులో ఉండి చనిపోయిన కనీసం ఆ కుటుంబాలను ఆదుకునే పరిస్థితి లేదని తెలిపారు. ఇప్పుడైనాఈప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చక పోతే వారి ఉసురు తగిలితేప్రభుత్వాలుఏవైనాగద్దె దిగే పరిస్థితి వస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్ర మంలో మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో పాటు టిడిపి నేతలు రమణా రెడ్డి, నాగార్జున రెడ్డి, షాహుల్, ఉమేష్, షరీఫ్, మహబూబ్ బాష, అంజి నేయులు రెడ్డి, శేఖర్ రెడ్డి, పలువురు అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల కాంగ్రెస్ మహానేతల కలయిక అపురూపం”

డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈనెల 28 న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవసభను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్ర మానికి ఏఐసిసి తరపున ముఖ్య అతిథిగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్కడు హాజరు కానున్నారు. మూడు రాష్ట్రాల కాంగ్రెస్ మహానేతల కలయిక అపురూపం అమోఘమని అన్నమయ్య డీసీసీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ శుక్రవారం కాంగ్రెస్ నేతలు ఫోటో చూపిస్తు ఎంతో ఉత్సా హంగా నేటి దినపత్రిక సూర్య విలేకరులతో మాట్లాడుతూ ఏపీశాసన సభలో కాంగ్రెస్ వై నాట్ ఏపీ అని ఆయన కంఠం పలికింది. వచ్చే 20 24 ఎన్నికల్లో అన్నమయ్య జిల్లా లోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను ముస్లిం మైనార్టీ లందరూ కలిసిమెలిసి కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించు కోవడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# జనసేన - టిడిపి కూటమికి తిరుగుండదు

– జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వచ్చే శాసనసభ ఎన్నికల్లో జనసేన – టిడిపి కూటమికి తిరుగుండదని శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు. ఇంటింటికి జనసేన – తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 34వ వార్డు నీరుగట్టివారిపల్లి,ఆర్‌ఆర్ లేఔట్,వినాయక స్వామి వీధి పరిసర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ప్రజలు కష్టాలు తీరాలంటే జనసేన,టిడిపీ కూటమిని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మరియు జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత మరియు తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి వినోద్ కుమార్,తెలుగుదేశం పార్టీ నాయకులు బాలమాలి శేఖర్,జనసేన నాయకులు దారం హరిప్రసాద్,ధరణి కుమార్ రాయల్,యాసిన్ తక్కోళ్ల శివ,కోటకొండ చంద్రశేఖర్,సోను,గని,హర్ష,వీర మహిళలు శాంతమ్మ,కవిత రాజమ్మ,రెడ్డమ్మ మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# జుమ్మా నమాజ్ పురస్కరించుకొని దూదేకుల, ముస్లిం సోదరులకు కలిసి విందు

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలో ఆంధ్ర కేసరి రోడ్డు లో ఉన్న దూదేకుల మసీదు కమిటీ చైర్మన్ సి నాగూర్, గౌతమి ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ మసీదు కమిటీ అధ్యక్షులు రాష్ట్ర దూదేకుల సంఘం గౌరవ సలహాదారులు పగడాల ఓబులేసు రాష్ట్ర ఉపాధ్యక్షులు పగడాల దస్తగిరి నూర్ హంజ దూదేకుల మసీదు నందు జుమ్మా నమాజ్ పురస్కరించుకొని దూదేకుల, ముస్లిం సోదరులు కలిసి విందు ఏర్పాటు చేశారు పేస్మామ్ మావ్జాన్, సిబ్బందికి బియ్యం అందజేశారు మసీదు సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు రిటైర్డ్ ఎస్ఐ కాధరయా,ఆర్ బాబు జిల్లా ప్రచార కార్యదర్శి సంఘ యువ నాయకులు కందుకూరి రఫీ, పగడాలకిరణ్,జూటూరు దస్తగిరి, పగిడాల మౌలాలి, కమాల్ భాష, నడింపల్లి బాదుల్లా, వాటర్ ప్లాంట్ సుభాన్, అల్యూమినియం దస్తగిరిపాల్గొన్నారు.



# రక్తం కక్కుకుని నిమ్మనపల్లి కస్తూరిబా గురుకుల విద్యార్థిని మృతి



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లి కస్తూరిబా గురుకుల పాఠశాల ఆరవ తరగతి విద్యార్థిని రక్తం కక్కుకుని మృతి చెందిన ఘటన శుక్రవారం మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో వెలుగు చూసింది. వివరాలు.. పలమనేరు మండలం, కొలమాసిన పల్లి గ్రామం, పల్నాడు కు చెందిన దంపతులు చందు సుజాత ల పెద్ద స్వాతి(13) మదనపల్లి నియోజకవర్గంలోని, నిమ్మనపల్లి ముస్టురు కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో స్వాతి ఆరవ తరగతి చదువుతోంది. తీవ్ర అస్వస్థతకు గురైన బాలికను గుర్తించి స్కూల్ యాజమాన్యం ఆసుపత్రికి తరలించకుండా నిర్లక్ష్యం చేశారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి తన బిడ్డను స్వగ్రామానికి తరలిస్తూ మార్గమధ్యంలోని పుంగనూరు ఆస్పత్రిలో చికిత్స చేయించారు పరిస్థితి విషమంగా ఉందని అక్కడి వైద్యులు మదనపల్లి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడంతో రాత్రి 11.30 వచ్చి ఆస్పత్రి అత్యవసర విభాగంలో చేరింది. బ్లడ్ వామిట్స్ ఇకమై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్వాతి చనిపోయింది.

# చంద్రబాబు నాయుడు కలిసిన ప్రవీణ్ రెడ్డి



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తో శుక్రవారం కలిసి అయిన ప్రొద్దుటూరు టిడిపి ఇంఛార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈ మధ్య ఒక కేసు పైన ప్రవీణ్ కుమార్ రెడ్డి అరెస్ట్ అయ్యి జైలుకు పోయిన విషయంపై వివరాలు అడిగి తెలుసుకొని ధైర్యంగా పోరాడాలని చెప్పడం జరిగిందన్నారు. ప్రొద్దుటూరులో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించిన అనంతరం రాబోయే ఎన్నికలలో ప్రొద్దుటూరులో గెలుపేలక్ష్యంగా పని చేయాలని చంద్రబాబు నాయుడు ప్రవీణ్ కు తెలిపారు.

# 17న డాక్టర్ రాజశేఖర్ అధ్వర్యంలో రామాపురంలో ఉచిత వైద్య శిబిరం



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం గ్రామంలో ఈనెల 17 వతేదిన ఆదివారం నాడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకూ డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ అధ్వర్యంలో గుండె,ఊపిరి తిత్తులు,ఎముకలు, కీళ్లు, చిన్నపిల్లలకు కంటి,దంత, సమస్యల పట్ల అనుభవం ఉన్న వైద్యులు వ్యాధుల ను పరిచిలించి వైద్య సేవలందిస్తారని ఈ అవకాశం ను,ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ పిలుపు నిచారు. ఈ శిబిరంలో డాక్టర్ కె చక్రధర్ రెడ్డి, డాక్టర్ పెంచలయ్య,డాక్టర్ సత్య ప్రసాద్ డాక్టర్ భాష్యంత్ రెడ్డి, డాక్టర్ వైష్ణవి ఫిజియోథెరపీ తదితరులు పాల్గొన నున్నారని నిర్వాహకులు తెలిపారు.

# భూ హక్కుల చట్టం 27 - 23 ను వెంటనే రద్దు చేయాలి

రాజంపేట టిడిపి నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి




**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో భూములు మొత్తం తమ ఆధీనంలో ఉండే విధంగా తీసుకొచ్చిన ఏపి భూ హక్కుల చట్టం 27–23 వెంటనే రద్దు చేయాలని రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి లోని కోర్టు సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఆయన మీడియా తో మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదల కడుపు కొట్టే విధంగా అరాచకం పాలన సాగుతుంది అన్నారు. ఈ చట్టం వల్ల కోర్టులో సివిల్ కేసు దాఖలు చేసే అవకాశం ఉండదుఅనిహెచ్చరించారు. రెవెన్యూ అధికారుల చేతుల్లోకి చట్టం పోతుందని ప్రజలు గమనించాలి అని సూచించారు. రాష్ట్రంలో శాసన వ్యవస్థ తో పాటు అన్ని అధికారిక వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు దేశంలో న్యాయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం ఉందని, న్యాయ వ్యవస్థ లో భూ తగాదా కేసులు చెల్లకుండా చేసే కుట్ర లో భాగమే ఈ చట్టంరాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# ఉద్యోగ సంఘాలకు దెబ్బ మిద దెబ్బ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి వామపక్ష కార్మికసంఘులకు వ్యతిరేకం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులోని బిజెపి నాయకుడు బి.పి.ప్రతాప్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూవామపక్ష ఉద్యోగ సంఘాలకు దెబ్బ మిద దెబ్బ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి వామపక్ష కార్మికసంఘులకు వ్యతిరేకంగా కార్మికసంఘం ఉంది అలాంటి పాఠశాల విద్యార్థి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఒక గాలి లావచ్చారు అయనకు తోడు వామపక్ష పాఠశాల విద్యార్థి సజ్జల రామకృష్ణ రెడ్డి అగ్ని లా తోడయ్యారు వామపక్ష కార్మిక, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వ్యూహం ముందె పసిగట్టె అలోచన కలిగినవారు కావడం వారిగురించి అతిగా ఉహించుకొని వామపక్ష పార్టీల సంఘాలు ఓట్లు వెసి గెలిపించారు ఇతర పార్టీల పైన వ్యతిరేకం కంటె సొంత ప్రయోజనాల అలోచనతో ఓట్లు సమయంలో వారు చెసె ఉద్యమాలు తెలిసిన సజ్జల ప్రతివ్యూహం లో చిత్తువుతున్నారు ఇప్పటికైె నా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు వామపక్ష గోడుగు నుండి బయటకు రండి ఆవేశం తో ఓడించడం కాదు వివేకం తో గెలవండి ఇలా ఓట్లు సమయంలో ఉద్యమపంథా విడనాడండి చలపడం జరిగింది.